నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 02 ఏప్రిల్ 2023

రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా ఏపూర్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ఏపూరు గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు దక్కించుకుంది.విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఏపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. హైదరాబాదులో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తారక రామారావు ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా సానబోయిన రజిత సుధాకర్ అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ తనకు అవార్డు వచ్చేందుకు సహకరించిన మంత్రి జగదీశ్‌రెడ్డికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చిరుధాన్యాలతో రక్తహీనతను నివారించొచ్చు

నవతెలంగాణ-తుంగతుర్తి

పిల్లలు చిన్నతనం నుండే పౌష్టికాహారం తీసుకున్నట్టయితే ఎత్తుకు తగ్గ బరువు కలిగి ఉంటారని, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వలన రక్తహీనత నివారించవచ్చునని అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల అన్నారు.శనివారం మండలపరిధిలోని గానుగుబండ అంగన్వాడీకేంద్రంలో నిర్వహించిన పోషణపక్వాడ, వెల్‌బేబీషో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా అందరూ మంచి పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు.గర్భిణులు, బాలింతలకు,తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్,సరిత, ఫిరోజ్, అంగన్వాడీ టీచర్లు శోభ, జ్యోతి, అంజలి, ఏఎన్ఎం నాగలక్ష్మీ, ఆశావర్కర్ రమా, ముత్తయ్య, నగేష్, నవ్య, వసంత, నవిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగంపై... టోల్ దెబ్బ

- పెరిగిన టోల్ చార్జీలతో రవాణా రంగంపై తీవ్ర ప్రభావం...
- నిత్యావసర సరుకుల ధరలపై పరోక్ష ప్రభావం
- 2014లో కి.మీ రూ 1.40 నేడు కి.మీకు రూ.9 లు
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండి పడుతున్న లారీ యజమానులు ప్రయాణికులు



నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్/నల్లగొండకలెక్టరేట్

ప్రభుత్వ విధానపర నిర్ణయాలు తీసుకున్నప్పుడు చట్ట సభల్లో చర్చ జరగాలి. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న టోల్ చార్జీల పెంపు పై ఎలాంటి చర్చ జరగ కుండా టోల్ చార్జీలు పెంచేలా ఉత్తర్వులు ఇచ్చారు. హైదరాబాద్- జాతీయ రహదారిలో జీఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలోనే మూడు టోల్ రాజాలు ఉన్నాయి. ఇవికాక మరో రెండు టోల్ ప్లాజాలు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. పంతంగి టోల్ ప్లాజాలో ప్రతిరోజు సుమారు 50 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రుసుములు పెంచడంతో వాహనదారులపై అదనపు భారం పడనుంది.

- పెరిగిన టోల్ ప్లాజా ధరలతో రవాణా రంగం కుదేలు...

సేవారంగంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న రవాణా రంగంపై ప్రభుత్వ విధానాలు కుదేలు చేసేలా ఉన్నాయి. కరోనా సమయంలో వాహనదారులు, యజమానులు తీవ్ర ఆర్థికంగా చితికిపోయారు. దానికి తోడు నిత్యం పెరుగుతున్న డీజిల్, పెట్రోల్ ధరలతో వాహనాలు నడపలేని దుస్థితి నెలకొంది. సరుకు రవాణా చేయడానికి కిరాయిలు సరిపోవడం లేదని లారీల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా కేంద్ర ప్రభుత్వం టోల్ ప్లాజా ల రుసుమును పెంచడం జరిగిందని వాహనదారులు వాపోతున్నారు.కేంద్రం పెంచిన టోల్ చార్జీలు ఏప్రిల్ 1 అర్ధరాత్రి నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. తేలికపాటి వాహనాలపై ట్రిప్పుకు 5 శాతం, భారీ వాహనాలపై ట్రిప్పుకు 10 శాతం మేర టోల్ చార్జీలు పెంచుతూ కేంద్ర నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల జిల్లాలో ని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రవాణా రంగానికి ఇప్పుడు మరింత నష్టం చేకూరుస్తున్నారని వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి మరి డీజిల్, పెట్రోల్ ధరలు పెంచాయని టోల్ చార్జీల పెంపును తక్షణం ఉపసంహరించుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ రహదారులపై టోల్‌గేట్ల చార్జీల పెంపు నల్లగొండ జిల్లా ఆర్టీవో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 159751 వాహనదారులపై ప్రభావం చూపనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 4 టోల్ ప్లాజా లలో ప్రతిరోజు జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఏపీలోని పని ప్రాంతాలకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉంటాయి. కార్లు, బస్సులు, భారీ, అతి భారీ వాహనాలు అధికంగా తిరుగుతూ ఉంటాయి. జాతీయ రహదారి 65 ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పంతంగి, కొర్లపాడు, కీసర, చీలకల్లు వద్ద టోల్ ప్లాజాలు ఉన్నాయి. ఇక్కడి నుండి నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాక పోకలు సాగిస్తూ ఉంటాయి. ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం ఐదు శాతం చార్జీలు పెంచడంతో వాహన దారులపై భారీగా భారం పడింది. పెంచిన చార్జీలు 31 మార్చ్ 2024 వరకు అమలులో ఉంటాయి.

నల్లగొండ జిల్లాలో మొత్తం 631000 వాహనాలు రిజిస్టర్ అయి ఉన్నాయి. అందులో ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి 74,134 వాహనాలు ఉండగా,556866 నాన్ ట్రాన్స్‌పోర్ట్‌వాహనాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు మిర్యాలగూడ లో ఆర్టీవో యూనిట్ కార్యాలయం ఉంది. జిల్లా వ్యాప్తంగా 73,591 ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉండగా, 56 773 నాన్ ట్రాన్స్‌పోర్ట్ మొత్తం 130364 వాహనాలు ఉన్నాయి. మిర్యాలగూడ యూనిట్ పరిధిలో 543 ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు,28844 నాన్ ట్రాన్స్‌పోర్ట్ మొత్తం 29387 వాహనాలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,59751 వాహనదారులపై టోల్ బారం పడనుంది.

పెరిగిన ధరలు....

కారు, జీపుకు ఒకవైపుకు గతంలో 90 రూపాయలు ఉండగా నేడు అది 95 కు చేరింది. గతంలో ఇరువైపున ఉన్న ధర 135 నుండి 140కి చేరగా, నెల పాస్ గతంలో 2965 కాస్త 3120 రూపాయలు అయ్యింది.

- ఎల్‌సీవివాహనాలు ఒకవైపుకు వెళ్లాలంటే 140 ఉండగా అది 150 కి చేరింది. ఇరువైపులా ఉన్న ధర 210 నుంచి 220 కి చేరగా నెల పాస్ 4685 నుండి 4930కి చేరింది.

- బస్సు, ట్రక్ వాహన టోల్ ధరలు ఒక వైపుకు 290 ఉండగా నేడు 305కు ఇరువైపులా 435 ఉండగా 460 కి నెల పాస్ 9685 నుండి 10,195 రూపాయలకు చేరుకుంది.- నాలుగు నుండి ఏడు ఆపై చక్రాలు గల వాహనాల టోల్ రేటు ఒకవైపుకు గతంలో 560 ఉండగా నేడు 590కి చేరింది. ఇరువైపులా 845 ఉండగా 885 కు, నెల పాస్ 18,740 నుండి 19720 రూపాయలకు చేరుకుంది.

నిత్యవసర సరుకుల ధరలపై పరోక్ష ప్రభావం

ప్రజావసరాల కోసం సరుకులను తరలించే రవాణా రంగం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండడంతో పాటు టోల్ ప్లాజా ల రుసుముల పెరగడంతో నిత్యవసర సరుకులు ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలకు టోల్ ప్లాజా ధరలు పెరగడం వల్ల పరోక్షంగా ప్రజలపై భారాలు తప్పేలా లేవు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచేలా చర్యలు చేపట్టడం గత తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగుతుంది. పెట్రోల్ డీజిల్ ధరలోనే రోడ్డు డెవలప్‌మెంట్ పేరుతో పన్నులు వసూలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం. అయినా కూడా రోడ్లను మరమ్మత్తు చేయకుండా, నూతన రోడ్లను నిర్మించకుండా ప్రయివేటు వ్యక్తులకు అప్పచెప్పడం జరుగుతుంది. రోడ్లు నిర్మించినప్రయివేటు సంస్థలు యథేచ్ఛగా ప్రజల నుంచి టోల్ వసూలు చేసేలా వెసులుబాటు కల్పించడం, ధరలు పెంచుకునేలా ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. తక్షణమే టోల్ ప్లాజాల రుసుములు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను, డీజిల్ పెట్రోల్ ధరలను అదుపు చేయాలని కోరుతున్నారు.

ప్రజలపై అదనపు భారాలు మోపడం అన్యాయం

> తొమ్మిది ఏండ్లుగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇది చాలదు అన్నట్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం టోల్ గేట్ చార్జీలు మరో మారు పెంచింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే తీవ్ర సంక్షోభంలో ఉన్న రవాణా రంగం కూదేలు కానుంది.



ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు యండి.పాషా..చౌటుప్పల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్యుల నడ్డి విరిచే కార్యక్రమాల చేస్తుంది. అనేక రకాలుగా పన్నులు విధిస్తూ రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది. ఒకే దేశంలో ఒకే టోల్ ప్లాజా రుసుములు ఉండాలి కానీ ఒక్కో టోల్ ప్లాజాలో ఒక్కోరకమైన ధరలు ఉంటున్నాయి. లారీల యజమానులు, మినీ గూడ్స్ వాహన యజమానులు ఆర్థికంగా చితికి పోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసుకొని పెంచిన టోల్ ప్లాజా ధరలను ఉపసంహరించుకోవాలి.



లారీ ఫైనాన్స్ కట్టడమే కష్టంగా ఉంది
లారీ యజమాని, బి.సోమయ్య.ఆరెగూడెం, చౌటుప్పల్ మండలం

ఉపాధి కోసం లారీలు తీసుకొని జీవనం సాగిస్తున్నాం. ఫైనాన్సుల ఇన్స్టాల్మెంట్ కోసం నానా ఇబ్బందులు పడుతున్నాం. డీజిల్ ధరలు పెరగడంతో నిర్వాణ ఖర్చులు పెరిగాయి. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా మా లారీ కిరాయిలు మాత్రం పెరగడం లేదు. ఇప్పుడు టోల్ ప్లాజా రుసుములు పెంచడం ఎంతవరకు సమంజసం. హైదరాబాదు నుండి మద్రాస్‌కు వెళ్లి వస్తే రూ. 20వేలు టోల్ ప్లాజాలకే అవుతున్నాయి. ఇక లారీ ఫైనాన్స్ కట్టడం ఎలా సాధ్యమవుతుంది. ప్రభుత్వం పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం..



మరింత సంక్షోభం లోకి వాహనరంగం...
చిన్నపాక లక్ష్మీనారాయణ (ఆల్ ఇండియా పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి)

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల సామాన్యుడు బతకలేని పరిస్థితి నెలకొంది. టోల్ రేట్ల పెంపు వల్ల వాహనరంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం పెంచిన టోటల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి. లేదంటే రవాన రంగా కార్మికులతో రాబోయే రోజుల్లో ఐక్య పోరాటాలు చేస్తాం.



వాహనదారులపై మరింత భారం...
దండంపల్లి సత్తయ్య (సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి)

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు తోడు కేంద్రం టోల్ ప్లాజా రేట్లు పెంచడంతో వాహనదారులపై మరింత భారం పడింది. మోటారు వాహన చట్టం వచ్చాక లైసెన్స్, ఫిట్నెస్ లు చెల్లించలేక వాహనదారులు నానా తండాలు పడుతున్నారు. టోల్ చార్జీలు పెంచి కేంద్ర ప్రభుత్వం దర్జాగా దారి దోపిడీ చేస్తోంది.



సామాన్యుడు బతికే పరిస్థితి లేదు- వేముల వెంకటేశం - డీసీఎం యజమాని నల్లగొండ

కిరాయిలు తగ్గాయి, రేట్లు పెరుగుతున్నాయి. చాలీచాలని జీతాలతో బ్రతకడం కష్టం.నేడు సామాన్యుడు జీవించే పరిస్థితి లేదు. ప్రభుత్వాలు ధనికున్ని ధనవంతులుగా, పేదోని ఇంకా పేదోడిగా మారుస్తున్నాయి. నెల మొత్తం తిరిగితే 20, 30 వేలు వస్తే నెల కిస్తికి 20 వేలు పోతే 10 వేలతోనే కుటుంబాన్ని నెట్టుకు రావాల్సి వస్తుంది.



ఫైనాన్స్ కట్టలేని పరిస్థితి-కందుల అంజయ్య - కారు యజమాని నలగొండ

ఇప్పటికే డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయి. పెరిగిన ధరలతో కస్టమర్లు రాక బండ్లు నడవడం లేదు. ఫైనాన్స్ కట్టలేకపోతున్నాం. కేంద్ర ప్రభుత్వం నిత్య వసర ధరలన్నీ పెంచింది. మొన్ననే గ్యాస్ ధర ను కూడా పెంచింది. నిత్యవసర ధరలన్నీ తగ్గించి సామాన్యుడికి అందు బాటులోకి తేవాలి.

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

హైదరాబాద్ పాతబస్తీ కేంద్రంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి శోభాయాత్రలో మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే పోస్టర్లను ప్రదర్శించారని, ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ పాతబస్తీ కేంద్రంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి శోభాయాత్రలో మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే పోస్టర్లను ప్రదర్శించారు.. ఈ దారుణమైన విషయాన్ని సీపీఐ(ఎం) ఖండిస్తుందని తెలిపారు. రాజాసింగ్ పై కండిషన్ బెయిల్ ఉన్నప్పటికీ బరితెగించి ఇలాంటి దుస్సంఘటనకు కారణమైన రాజా సింగను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాముని, మతాన్ని రాజకీయాలకు వాడుకొని రాజ్యాంగ విరుద్ధమైన కార్యక్రమాలను బీజేపీ అనుసరిస్తుందన్నారు. మతాన్ని, రాజకీయాలకు వాడుకోవద్దని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించిన తన తీరును మాత్రం మార్చుకోవడం లేదన్నారు. బీజేపీకి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీద నమ్మకం లేదని, కేవలం అధికారం కోసం రాజ్యాంగాన్ని వాడుకుంటుందని చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో బసవ కళ్యాణ్ బీజేపీ ఎమ్మెల్యే రామున్ని విగ్రహం మీద పాదాలు మోపిదండ వేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి ఉత్తరాది భాష అయినా హిందీని బలవంతంగా రుద్దుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాన్ని బీజేపీ బలవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. సమాజ అభివృద్ధి కోరుకునే వాళ్లు బీజేపీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలన్నారు.సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ పార్టీలు కలిసి బీజేపీ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ మీద కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీబీఐ, ఈడీల చేత దాడులు చేయించాలని గవర్నర్‌ని కోరటం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్, సీఐటీయూ ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, స్థానిక నాయకులు శీల రాజయ్య, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

బిగ్‌హెల్ప్ సేవలు అభినందనీయం

- డీఈఓ అశోక్



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

బిగ్‌హెల్ప్ సేవలు అభినందనీయమని డీఈవో అశోక్ అన్నారు.శనివారం టేకుమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బిగ్‌హెల్ప్ సంస్థ మాజీ ప్రధాన కార్యదర్శి జవహర్ జ్ఞాపకార్థం రూ.2.10లక్షల విలువగల కళావేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సామాజిక కార్యకర్త దుర్గాం వెంకటయ్య విజ్ఞప్తి మేరకు టేకుమట్ల గ్రామాన్ని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు చాంద్‌పాషా, తల్లిదండ్రులు లేని పిల్లల కోసం ఈ సంస్థను స్థాపించి, ప్రతి సంవత్సరం ఆరవ తరగతి నుండి డిగ్రీ వరకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు.ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమట్ల పాఠశాలను దత్తత తీసుకొని ఆ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 80 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం శుభపరిమాణమన్నారు.ఇదే జిల్లాలో పిల్లలమర్రి, నామవరం, గడ్డిపల్లి, పాఠశాలలను కూడా దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న పీఈటి మల్లేష్ ఉమ్మడి రాష్ట్రాలకు ప్రధాన కార్యదర్శిగా సేవాలందిస్తూ,మరికొన్ని పాఠశాలలకు చేయూతనివ్వడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిండిగ పద్మ నాగేందర్, ఎంపీటీసీ చింత అలివేలు , .జవహర్‌లాల్ కూతురు లోహిత మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి , ఉపాద్యాయులు రెడ్యానాయక్, పద్మలీల,రామలింగారెడ్డి, ఉపేందర్, అరుంధతి, శోబాబాయ్, జయమ్మ వివిధ ప్రగతి డైరెక్టర్లు నామనాగన్న, సుధీర్‌కుమార్,యాదయ్య, కోటేశ్వరరావు లు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలో ఏప్రిల్ మూడవ తేదీ నుంచి జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండలవిద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య తెలిపారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 630 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 160 మంది విద్యార్థులు, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 160 మంది, వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 160 మంది, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 150 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడును. విద్యార్థులందరూ ఉదయం 8:30 వరకు పరీక్షాకేంద్రాల్లోకి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్ని పరీక్షాకేంద్రాల సీఎస్, డీఓలు తదితరులు పాల్గొన్నారు.





చౌటుప్పల్ కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ కోర్టును శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి బాలభాస్కర్ ఆకస్మికంగా సందర్శించారు. కోర్టులో ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి బాలభాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో అదనపు కోర్టు, పోక్సో కోర్టు ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. రెగ్యులర్ ఆఫీసర్ ఉండే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. సిబ్బందిని పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి కోర్టును పనిని ఇంకా సులభం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్ ఆధ్వర్యంలో జడ్జి బాలభాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, లైబ్రరీ కార్యదర్శి జక్కర్తి శేఖర్, మహిళా రిప్రజెంటేటీవ్ ఎ.స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, తడక మోహన్, ఎలమోని శ్రీనివాస్, బాల్యం చలపతి, మక్తాల్ నర్సింహా, బడుగు శ్రీకాంత్, ఎమ్.డి.ఖయ్యూమ్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కుప్పలు...తిప్పలు

- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం రాశులు
- ముమ్మరంగా సాగుతున్న వరి కోతలు
- ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు
- అయోమయంలో అన్నదాతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ


ఖరీఫ్ సీజన్ వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాలలో ఇప్పటివరకు 20 శాతం వరకు కోతలు జరిగాయి. ఆయకట్టు ప్రాంతంలో ప్రధానంగా సన్నరకం దాన్యం పండించగా నాన్ ఆయకట్టు ప్రాంతంలో బోర్లు బావులు కింద 1010 రకం దాన్యం పెద్ద ఎత్తున పండించారు. గత పక్షం రోజుల నుండి వరి కోతలు ముమ్మరంగా సాగుతుఉండడంతో కోసిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సన్న రకం ధాన్యానికి మద్దతు కంటే అదనంగా వెచ్చించి మిల్లర్లు కొనుగోలు చేస్తుండగా దొడ్డు1010 రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. ఈ రకం దాన్యం కేవలం ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పుడు వరకు కొనుగోలు ప్రారంభించలేదు. దీంతో కేంద్రాల వద్దనే ధాన్యం రాశులు పెట్టుకుని రోజుల తరబడి పడిగాపులు కాస్తూ ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి, పగలు ధాన్యం రాశుల వద్దనే కాలం గడుపుతున్నారు. పైగా గత కొన్ని రోజులుగా వాతావరణంలో మార్పులు రావడం చిరుజల్లులు కురవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రకృతిలో ఎప్పుడు మార్పు వస్తుందో.. ఎప్పుడు వర్షం పడుతుందో.. తన పంట పరిస్థితి ఏంమౌతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కుప్పలు తిప్పలుగా ధాన్యం రాశులు

ఆయకట్టుతో పాటు నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించకపోవడంతో దాన్యం రాశులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పేరుకుపోయాయి. గతంలో నిర్ణయించిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు నేరుగా ధాన్యాన్ని తరలించి నిల్వ చేస్తున్నారు. పక్షం రోజులుగా కోతలు ముమ్మరంగా సాగుతుడడంతో ధాన్యం రాశులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు తరలివస్తున్నాయి. కొనుగోలు జరగకపోవడంతో కేంద్రాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. గత రబీలో జిల్లావ్యాప్తంగా 250 ఐకేపీ, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో ఐకేపీ 140, పిఎసిఎస్ 138 మొత్తం 278 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ సీజన్‌లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, వాటిని కొనుగోలు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. దీనికి రెండు కోట్ల గన్ని బ్యాగులు అవసరం ఉండగా 1.20 కోట్ల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

త్వరలో ప్రారంభిస్తాం...
వెంకటేశ్వర్లు(డీఎస్ఓ)

దొడ్డు రకం దాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నాం. ఇప్పటికే కేంద్రాల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నాం. త్వరలోనే కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేపట్టతం.



ఉదయ సముద్రం ప్రాజెక్ట్ భూసేకరణకు రూ.22 కోట్లు మంజూరు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ భూసేకరణ నిమిత్తం రూ. 22 కోట్లు మంజూరు అయినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ నియోజవర్గం ప్రాంత ప్రజల కలల ప్రాజెక్ట్ ఉదయ సముద్రం పూర్తికై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ పనులకు వేగవంతం చేయించి వీలనయినంత తొందరలో సాగునీరు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిధులు మంజూరు చేసిన ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ స్థలాల క్రమబద్ధికరణ కోసం 2 జూన్ 2014 వ తేదీ వరకు ఉన్న కట్ ఆఫ్ తేదీని 2 జూన్ 2020 వరకు పెంపు చేసినందున అర్హులైన వారు స్థలాల క్రమ బద్దీకరణకు ఈ నెల ఒకటి నుండి 30 వ తేదీ వరకు మీ సేవ కేంద్రల ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములపై క్రమబద్ధికరణ, హక్కుల బదిలి చేయుటకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని మీ సేవ ద్వారా ఈ నెల 30 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈ పేర్కొన్నారు.

కొనుగోలుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి

- 278 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు
- అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో యాసంగి 2022-23 సీజన్‌లో వరి ధాన్యం సేకరణ కు సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ ఆదేశాల ననుసరించి కొనుగోళ్లు చేసేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, మిల్లర్‌లు, గ్రామీణాభివృద్ధి శాఖ, సహకార శాఖ,వ్యవసాయ శాఖ,మార్కెటింగ్ శాఖ, రవాణా శాఖ ల అధికారులతో యాసంగి పంట సీజన్ లో ధాన్యం సేకరణ, రైతులకు మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం యాసంగి సీజన్ పంట కొనుగోళ్ల దృష్టిలో వుంచుకొని పకడ్బందీగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో 278 కొనుగోలు కేంద్రాలు, పీఏసీఎస్ ద్వారా 140, ఐకేపీ ద్వారా 138 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు గ్రామీణాభివృద్ధి శాఖ, సహకార శాఖ తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి సుచరిత, రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి,మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్, మిల్లర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయంతి ఉత్సవాల నిర్వహణ

డాక్టర్ జగ్జీవన్ రామ్, జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అందరి సలహాలు, సూచనలతో ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 5న బాబు జగ్జీవన్‌రామ్, 11న జ్యోతిరావుపూలే, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అపూర్వరావుతో కలిసి, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, బీసీ సంఘాల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ తెగల, బీసీ, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో ప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధికారుల సమన్వయంతో ఎక్కడ లోటుపాట్లకు తావు లేకుండా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు పోలీస్‌శాఖ నుండి బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు కలిత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో అన్ని పోలీస్ స్టేషన్లకు సూచనలు జారీ చేస్తామని తెలిపారు. కులాల మధ్య తారతమ్య బేధాలు తలెత్తకుండా గ్రామాలలో పోలీసులు పని చేసేలా కృషి చేస్తానని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్‌డీఓ జయచంద్రరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారిణి సల్మాభాను, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు బొర్రా సుధాకర్, చోల్లేటి ప్రభాకర్ (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి), కత్తుల షణ్ముఖ్, కొండేటి వెంకట్, పాలడుగు నాగార్జున, నూనె వెంకట స్వామి, గోలి ఏడుకొండలు, పెరిక ఉమామహేశ్వర్, బకరం శ్రీనివాస్, చక్ర హరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, శ్రీమతి పెరిక సంహిత రాణి, కత్తుల మహేశ్వర్, కత్తుల జగన్, రంగాపూర్ యాదయ్య, కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, వైద్యుల సత్యనారాయణ, రుద్రాక్షి వెంకన్న, మారుపాక నరేందర్, అద్దంకి రవీందర్, రేఖల సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయరంగు అంటకుండా జయంతి ఉత్సవాలను నిర్వహించాలి

మహనీయుల జయంతి ఉత్సవ కార్యక్రమాలకు ఎలాంటి రాజకీయరంగు అంటకుండా, తారతమ్యం లేకుండా ఘనంగా ప్రజలందరి పండుగగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని పలువురు దళిత, గిరిజన, బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల, బీసీ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డికి తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. మహనీయుల జయంతి రోజున ఆస్పత్రులలో పండ్లను పంపిణీ చేయాలని, జిల్లా అధికారులు, ఉద్యోగులు విద్యార్థులతో పాటు ప్రజలు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి 14వ తేదీ వరకు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని హాస్టల్‌లోని విద్యార్థులకు వకృత్వ,



వ్యాసరచన పోటీలు నిర్వహించి మహనీయుల జీవిత చరిత్రలను వారికి తెలియజేయాలన్నారు. జిల్లాలో కుల వివక్ష ఎక్కువగా ఉందని దానిని రూపుమాపడానికి సహ పత్తి భోజనాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమాలను గ్రామ, మండల స్థాయిలో అధికారికంగా చేసే విధంగా కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ను కోరారు. అట్రాసిటీ కేసులపై సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని, మానిటరింగ్ కమిటీ సమావేశము ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నెలలో ఒకసారి జిల్లా కలెక్టరేట్లో, పోలీస్ కార్యాలయాలలో దళితుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. తద్వారా వారి సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు.

ప్రజలపై పన్నులు... కార్పొరేట్లకు రాయితీలు

- చలో ఢిల్లీని జయప్రదం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూర్

ప్రజలపై పన్నులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని, ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మోడీ సర్కారును గద్దె దించితేనేదేశానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నిత్యవసర ధరలువిపరీతంగా పెరిగిపోయి, సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా దేశంలో అమలు చేస్తున్నకార్పొరేట్, మతోన్మాదఅనుకూల విధానాలనురైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగాతెలంగాణ రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించేచలో ఢిల్లీ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కోరారు. నరేంద్ర మోడీ దేశ ప్రజల భవిష్యత్తును ఆదాని, అంబానీలకు తాకట్టుపెట్టి, ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, వల్లూరి శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్, వెంకటయ్య కుక్కునూరు నాగేష్, రబ్బాని, పడసబోయిన యాదగిరి, కర్నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

బీజేపీ ప్రభుత్వం ఎనిమిది ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను, రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయగౌడ్, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుపాశం లింగయ్య,కర్నాటి యాదయ్య నాగటి భాస్కర్ కావలి లింగస్వామి, పులకరం యాదయ్య, గాలెంక నరేష్, సాయం శివ, పిట్టల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ :కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రధం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సీఐటీయూ



జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ కోరారు. చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక, కర్షక సదస్సుకు హాజరై మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణలు చేయడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. రైతు చట్టాలను పూర్తి స్థాయిలో రద్దు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని బలపరుస్తూ ఏప్రిల్ 5న మండల కేంద్రంలో జరిపే నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరూరి శీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు వడ్డేపల్లి ఎల్లయ్య, ఏళ్ళు మారయ్య కడగంచి నర్సింహ, సిలివేరు అంజయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, పాల లక్ష్మయ్య,బాకి అండాలు తదితరులు పాల్గొన్నారు.

మోటర్లకు మీటర్లు పెట్టేందుకు కేంద్రం ఒత్తిడి

- కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు ఊరకుక్కల్లా వెంటడుతున్నాయి
- గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నిలదియ్యాలి
- ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్యయాదవ్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మోటర్లకు మీటర్లు పెట్టాలి అంటూ మోడీ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ వెల్లడించారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. కేంద్రం మాట విననందుకు రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన 30 వేల కోట్లు మంజూరీని అడ్డుకుంటున్నారని విమర్శించారు. అటువంటి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గ్రామాల్లోకి వస్తే నిలదియ్యాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను ఊర కుక్కల్లా ఉసి గొల్పుతున్నారని ఆరోపించారు. అసత్య ఆరోపణలు, అబద్దాలు ప్రచారం చేస్తున్న బీజేపీ పాలకులు తెలంగాణాలో అభివృద్ధి నిరోధకులుగా మారారని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలో స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శాసన సభ్యులుగా ఎన్నికయ్యాకే అభివృద్ధి మొదలైందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీ ఆర్ యస్ విజయ్ దుందిభి



మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలను అక్కున చేర్చుకోవడమే కాకుండా వారి పెళ్ళిలకు ముఖ్యమంత్రి కేసీఆర్ కానుకగా అందించే కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకాల అమలు గులాబీ జెండా ఎగురుతున్న తెలంగాణా రాష్ట్రంలోనే నన్నది ప్రతి ఒక్కరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా అవతరించిన నాటి నుండి హస్తిన పీఠం కదులుతుందన్న భయం మోడీని వెంటాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రామ్‌రెడ్డి, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు చీర పంకజ్ యాదవ్, కల్లుగీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, బొర్ర సుధాకర్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, వైస్ ఎంపీపీలు ఏనుగు వెంకట్ రెడ్డి, సూదిరెడ్డి సుమలత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మెన్, కందుల రేణుక లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్, మండల పార్టీ కార్యదర్శి, వనపర్తి నాగేశ్వరరావు, కందిమల్ల నరేందర్ రెడ్డి, రైతు బంద్ జిల్లా కమిటీ సభ్యురాలు వనపర్తి జ్యోతి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొండ్రస్వరూప, కంచర్ల విజయ, మహేశ్వరి పలువురు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల కమిటీలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీవి మతిలేని మాటలు

నడ్డా చేసిన విమర్శల్లో వాస్తవం లేదు

విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల

బీజేపీ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు బీఆర్ఎస్‌పై చేసిన విమర్శల్లో వాస్తవం లేదన్నారు. దేశాన్ని దోచుకుతింటున్న ఆధాని, అంబానీల అక్రమాలకు వంత పాడుతున్న మోడీ, అమిత్, నడ్డాలాంటి వారు దేశంలోనే అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం పై ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం పై నిరాధారమైన వాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ఈడీ విషయంలో కల్వకుంట్ల కవిత స్పష్టంగా ఉందన్నారు.మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వస్తువులపై 45 శాతం భారం వేశారని తెలిపారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, టోల్‌తో పాటు చివరకు మాత్రల ధరలు కూడా పేదవాడికి అందని దూరం తీసుకెళ్లారని విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లు పోటీపడి ప్రభుత్వంపై విమర్షలు చేస్తున్నారని వారి కలలు కళగానే మిగులుతాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, దేప వెంకట్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకం

అమలులో కలెక్టర్లదే క్రియాశీలక పాత్ర

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గొర్రెల పంపిణీ పథకం అమలులో జిల్లా కలెక్టర్లదే క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పశుసంవర్ధన శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గొర్రెల పంపిణీ పథకంపై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణా రెడ్డి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా ఉండాలి



- నిత్యవసర వస్తువుల అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులు ఐక్యంగా ఉండి ఆపదలో ఒకరికొకరు సహకరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ముత్తిరెడ్డి కుంటకు చెందిన మందడి ఎల్లమ్మ ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆమెకు 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఆపదలో ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. కార్మికులు విధిగా సంఘంలో ఉండి సభ్యత్వాలు తీసుకుని గుర్తింపు కార్డులు పొందాలన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాండు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పీ. గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్పీ సైదులు నాయక్, ఉపాధ్యక్షులు నాగులు మీరా, వలపట్ల సురేందర్, బుజ్జి బాబు, గౌస్, క్రాంతి, ప్రసాదు, నాగేంద్ర సింగ్, రాంబాబు, ఉప్పల కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గాలి ప్రేమలతకు సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి మత్స కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి నరసింహ సతీమణి గాలి ప్రేమలత పెద్దకర్మ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభకు పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అధ్యక్షత వహించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గాలి ప్రేమలత మహిళా సంఘం సభ్యురాలుగా, మహిళా సంఘం ప్రజానాట్య మండలి కార్మికురాలిగా ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ మహిళలను ఆటల పాటలతోటి చైతన్యం చేస్తూ ప్రజలకు ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కుమ్మరి శంకర్, దండు శంకర్, సోమనబోయిన సైదులు, ఆమనగంటి గోపీనాథ్, పులిపెల్లి శంకర్ రెడ్డి, సైదులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు మేడి ముకుందా, మగ్దూరి ఐలయ్య, సంగీత దర్శకులు పంగ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మంచినీటి ఎద్దడిని నివారించాలి

- ఖాళీ బిందెలు నల్లజెండాలతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామాలలో మంచినీటి ఎద్దడిని నివారించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. శనివారం మండలంలోని హాత్య తండాలో మిషన్ భగీరథ నల్లవద్ద ఖాళీ బిందెలతో నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండలోని ఆంజనేయస్వామి గుడి వద్ద సుమారు 200 ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదని, తమకు అందిన సమాచారం మేరకు స్పందించి మినరల్ వాటర్‌ను అందించినట్లు తెలిపారు. నెలల తరబడి మంచినీరు రాకపోవడంతో తండవాసులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటింటికి మంచిని అందిస్తామన్న ప్రభుత్వం మంచినీరు అందించడం లేదని విమర్శించారు. మిషన్ భగీరథ నీళ్ల అందరికీ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట గ్రామ నాయకులు జాను నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేందుకు ముందుంటా

- వింజం రాజేంద్రప్రసాద్
- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని అగ్రో డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు ఏర్పాటు చేసిన అల్పాహార పంపిణీలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు రోగులకు అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. రోగులకు మూడు రోజులకు అవసరమైన అల్పాహారం అందజేయాలని 6వేలు రూపాయలు ఆర్థిక సాయం క్లబ్‌కు అందజేశారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్‌కు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డైమండ్ శ్రీనివాస్, గీత, మురహరి, భాగ్యలక్ష్మి, బీఎం.నాయుడు, శత్రయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ చందంపల్లిలో ఎంపీపీ శ్రీదేవి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలోని చందంపల్లి గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు శనివారం పర్యటించారు. ఇటీవల ట్యాంకుపై నుండి కిందపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాతక నాగరాజును పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి కార్యదర్శి సరస్వతి కలిసి గ్రామంలో పర్యటించారు. పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి ప్రాథమిక పాఠశాలను పర్యవేక్షించి విద్యార్థులతో మాట్లాడి భోజన సదుపాయాలు రికార్డులను తనిఖీ చేశారు. ఆమె వెంట స్థానికులు సుధాకర్ రెడ్డి, చిర్రబోయిన శీను, యార క్రాంతి, గాధగోని మహేష్, ముక్కముల లింగస్వామి, ముక్కముల సురేష్, వరికుప్పల నాగరాజు, యార అశోకు, వేణు, వెంకన్న, రాంబాబు, బిక్షం, సురేష్, శివ, దార శ్రీను, శ్రీహరి, సతీష్, కే.మహేష్, వై మహేష్, సైదులు పాల్గొన్నారు.

పెంచిన టోల్ టాక్స్‌ను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్రం పెంచిన టోల్ టాక్సులను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ కిలోమీటర్‌కు మూడు రూపాయల చొప్పున టోల్ ట్యాక్స్ పెంచడం వల్ల వాహనదారులపై భారం పడుతుందన్నారు. నిత్యవసర వస్తువులు రవాణా చేసే వాహనాలపై భారం పడడంతో రవాణా, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంటుందని వాపోయారు. ప్రధానంగా రవాణా రంగంపై భారం పడుతుందని ఆ భారం నిత్యవసర వస్తువులపై పడుతుందని చివరికి పేద ప్రజలు ఆ భారం మోయాల్సి వస్తుందని వాపోయారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. టోల్ ట్యాక్స్ పెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, టూటౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, గుణగంటి రాంచంద్రు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి గ్రామాపంచాయితి పరిదిలోని చింతపల్లి తండాకు చెందిన జటావాట్ హాతీరాం ఇటీవల బైకుపై నుంచి కింద పడి గాయాలయ్యాయి. శనివారం స్థానిక సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, వైఎస్ఆర్టీపి మండల అధ్యక్షుడు జటావాట్ రాజశేఖర్ నాయక్ హాతీరాం ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందేలా చూడాలి

- జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్




నవతెలంగాణ-నల్లగొండ దెస్క్

సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందేలా చూడాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో జడ్పీ సమావేశ మందిరంలో 1 నుండి 7 స్థాయి సంఘాల సమావేశంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్యయాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామి మెటిరియల్ కాంపోనెంట్ వచ్చే విధంగా, స్వయం సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందే విధంగా, అలాగే మళ్ళీ వారు ఎప్పటి కప్పుడు తీసుకున్న రుణాలకు చెల్లింపుల చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసే విధంగా, అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరిగినదని, వారికి సహకారం అందే విధంగా మరియు సొంత జాగ ఉండి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది. దీనికి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయవలసినదిగా జిల్లా అధికారులకు సూచించారు. జడ్పీ స్థాయి సంఘ అధ్యక్షులు, జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్స్ నిర్మించడం వలన మురుగు నీరు పంట చేలకు వెళ్ళటం వలన సమస్య ఏర్పడుతున్నదని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. కనగల్ జెడ్పీటీసీ వెంకటేశం మాట్లాడుతూ ఐబీ అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావడంలేదని ఎటువంటి సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆరవ స్థాయి సంఘం చైర్మెన్ నారబోయిన స్వరూప రాణి మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులను 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని, అలాగే న్యూట్రిషన్ ఫుడ్ అందేలా చూడాలని, మెడిటేషన్ చేయించాలని, జిల్లాలో కాలేజిలో కానీ, స్కూళ్లలో గానీ నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు కమిటి సభ్యులను ఆహ్వానించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఐదవ స్థాయి సంఘం చైర్మెన్ కంకణాల ప్రవీణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించే పోషక అభియాన్ కార్యక్రమాలు చాలా బాగున్నాయని, గ్రామాలలో అడపిల్లలను చిన్న చూపుగా చూస్తున్నారని, ఆడైనా, మగైన, సమానమేనని ప్రజలకు సూచించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం వచ్చిన దగ్గర నుండి బాల్య వివాహాలు తగ్గినాయని, మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసేల అదికారులకు సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ జెడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం 02 ఏప్రిల్ 2023



హైకోర్టు న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కోదాడ వాసి ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మండలం తొగార్రాయి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది పల్లె నాగేశ్వరరావు హైకోర్టు న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా శనివారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషా లక్ష్మీనారాయణ అభినందించి మాట్లాడుతూ పల్లె నాగేశ్వరరావు రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పదవి పొంది కోదాడకు వన్నె తెచ్చారని కొనియాడారు.రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాక్షించారు.



జాతీయ హ్యూమన్ రైట్స్ కన్స్యూమర్ జిల్లా అధ్యక్షులుగా రవికుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు.శనివారం తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన తడకమళ్ళ రవికుమార్ ను జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు తడకమల రవికుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, అలాగే తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



'పది'పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- అన్నికేంద్రాలలోనూ మౌలిక వసతులు కల్పించాలి
- పరీక్షాకేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 3 నుండి 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శనివారం వెబెక్స్ ద్వారా పదవ తరగతి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డస్క్ లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పిల్లలకు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. ఆర్డీవోలు డివిజన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించాలని, మండలాలలో తాహాసిల్దార్, ఎంపీడీవోలు పరీక్షా కేంద్రాలను పరిశీలించాలన్నారు.పరీక్షా కేంద్రానికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు వెళ్ళటానికి అనుమతి లేదని, అధికారులు ఆదిశగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో 12,386 మంది పరీక్షలు రాస్తున్నారని,వారి కోసం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య బృందాలు అవసరమైన మందులతో సిద్ధంగా ఉంచాలని డీఎం అండ్ హెచ్ ఓ డా. కోటాచలం ను ఆదేశించారు. గ్రామాలలోని పరీక్ష కేంద్రాలను పంచాయతీ సిబ్బంది ,మున్సిపల్ పరిధిలోని పరీక్ష కేంద్రాలను శానిటేషన్ సిబ్బంది ప్రతి కేంద్రాలని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.విద్యుత్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అలాగే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు.



5న 'ఛలోఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

ప్రధాని మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 5న జరిగే చలోఢిల్లీ కారయక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలో సీఐటీయూ,వ్యవసాయ కార్మికసంఘం,రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారజాతానుద్దేశించి ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 8 ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలు, రైతు,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలతో నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే నిరసనకు లక్షలాదిమంది తరలొచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి,తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ బొజ్జ శ్రీను, రైతుసంఘం మండలకార్యదర్శి కుసు సైదులు,వ్యవసాయకార్మికసంఘం మండల కార్యదర్శి పులసరి వెంకటముత్యం, నాయకులు గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కందాల కృష్ణారెడ్డి, బాలగాని సోమయ్య పున్నయ్య, శ్రీను, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

కార్పొరేట్ కంపెనీలకు పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం

మద్దిరాల: కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ దేశ సంపదను అంబాని, అదానీలకు బీజేపీ ప్రభుత్వం కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు.సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు.ఏడాదికి కోటి ఉద్యోగాలని ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు.నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్దనోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, శ్రామికమహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కల్లేపల్లి భాస్కర్, వల్లోజు యాదగిరి, వెంకన్న, ఎల్లయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

మోతె: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జీపు ప్రచార జాతా మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు,సిరికొండ, రావిపహాడ్ గ్రామాలలో కొనసాగింది.ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ ఎన్నికలకు ముందు తాను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయిందన్నారు . లేబర్ చట్టాల పేరుతో కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కులను కాలరాసే విధంగా పార్లమెంటులో చట్టాలను చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా



చివ్వెంలలో...

అధ్యక్షులు రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి,కిన్నెర పోతయ్య, గుంటగాని ఏసు, చిట్యాల రవిచంద్ర చారి,మహేశ్ పాల్గొన్నారు.

చివ్వెంల: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న జరిగే చలోఢిల్లీని ప్రజలంతా లక్షలాదిగా తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలానికి చేరుకుంది.ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు.ఏడాదికి కోటి ఉద్యోగాలని ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారని, నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్దనోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు ఏకలక్ష్మి,



తుంగతుర్తిలో...

సీఐటీయూ మండలనాయకులు అమ్మయ్య, రాములు, వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: ప్రధాని మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకిస్తూ ఈనెల 5న జరిగే చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారజాతా మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ గద్దెదిగేంత వరకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు.జాతాకు రైతుసంఘం, సీఐటీయూ, వ్యకాస నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి, పల్లా సుదర్శన్, సీఐటీయూ మండల నాయకులు అంతయ్య రైతుసంఘం మండలనాయకులు విష్ణుమూర్తి, ఎల్లయ్య, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి ముత్తయ్య, నాయకులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కార్పొరేట్ శక్తులకు పెద్ద పీట వేస్తూ దేశ సంపదను అంబానీ , అదానీలకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అన్నారు. సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలానికి చేరుకుంది. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని ప్రధాని మోడీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు.నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్ద నోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం ఈనెల 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులకు ఘనంగా స్వాగతం



నూతనకల్‌లో..

పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మిట్టపల్లి లక్ష్మీ, వనం సోమయ్య రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంబాని,అదానిలకు ప్రజాసంపదను దోచిపెడుతున్న మోడీ

ఆత్మకూరుఎస్ : దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అంబాని, అదానిలకు ప్రజా సంపదను అక్రమంగా దోచిపెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు.శనివారం సీఐటీయూ,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలపరిధిలోని కోటపహాడ్, తుమ్మలపెన్‌పహాడ్, దాచారం, ఏపూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు.ఏడాదికి కోటి ఉద్యోగాలని ప్రయివేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారని, నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్దనోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందన్నారు.పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచడంమూలంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి విధానాలను ఎదురు కొనకపోతే,ఈ విధానాలను కొనసాగిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాబోవు రోజుల్లో ప్రజలు మరింత ఇక్కట్ల పాలవుతారని తెలిపారు.ఈ ప్రభుత్వానికి నిలదీయడం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు,సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మీ, మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, బోయిళ్ళసాంబయ్య,కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి, నాయకులు పెండెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డ జిల్లాదాసుకు విప్లవజోహార్లు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జిల్లాదాసు గుండెపోటుతో మరణించడం జరిగిందని, వారి మరణం వారి కుటుంబానికి పార్టీకి తీరనిలోటుగా భావిస్తూ వారి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు ముందుకు రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం కాపుగల్లు గ్రామంలో ఆ పార్టీ శాఖ ఆధ్వర్యంలో వారి భౌతికకాయానికి ఎర్రజెండా కప్పి జోహార్లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సుదీర్ఘంగా పార్టీలో కొనసాగుతూ పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగా ప్రజా సమస్యల పైన అనేక ఉద్యమాలు కొనసాగిస్తూ గ్రామంలో ఉన్న ప్రజలందరితో మమేకమయ్యారన్నారు. గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో అగ్రగామిగా నిలిచారన్నారు.గ్రామంలో పేదలకు ఇండ్లు,స్థలాలు కావాలని పోరాటం నిర్వహించడంతోపాటు వ్యవసాయ కార్మికుల సమస్యల పైన, రైతుల సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల సైతం గ్రామాల్లోకి రప్పించి వారి సమస్య పరిష్కరించే వారని అన్నారు, కాపుల్లు గ్రామంలో సిపిఎంపార్టీ పైన అనేక నిర్బంధాలు ప్రయోగించిన మొక్కవోని ధైర్యంతో నిలబడి ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లారని వారన్నారు. కమ్యూనిస్టులు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సమయంలో చనిపోయిన వారు చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలుస్తారని దాసు చనిపోవడం పార్టీకి తీరని లోటుగా భావిస్తూ వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, సిఐటియు జిల్లా కోశాధికారి కెవి నారాయణ, ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, దాసరి శ్రీనివాస్, కాసానిధనయ, లింగయ్య, బోస్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం ప్రకటన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 4 మంగళవారం ఉదయం 10 గంటలకు దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూలు అమ్ముకొనుట, తలనీలాలు ఒక సంవత్సరం పాటు సేకరించుకొనుటకు బహిరంగ వేలం వేయనునట్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారి వై. శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు దేవాలయంలో మీ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 98660 25576 ను సంప్రదించాలని తెలిపారు.



రైతులతోనే సహకారసంఘాల అభివృద్ధి

నవతెలంగాణ-చిలుకూరు

రైతులతోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా సహకార సంఘం డైరెక్టర్ కొండా సైదయ్య, చిలుకూరు సంఘం చైర్మెన్ అలసకాని జనార్థన్ అన్నారు.శుక్రవారం మండలంలోని పాలేఅన్నవరం చిలుకూరు మండలకేంద్రం సహకార సంఘాల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా వారు మాట్లాడారు.సహకార సంఘాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయంటే అది రైతులతోనే సాధ్యమన్నారు.ఏప్రిల్ నెల నుండి స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలందించేందుకు సంఘం సిద్ధంగా ఉందన్నారు. రుణాలు కావాల్సిన రైతులు సంఘంలోని సీఈఓలను సంప్రదించి తీసుకోవాలన్నారు.గతంలో జిల్లా సహకార సంఘాలు 9 ఉండగా ప్రస్తుతం అది 12 నుండి 13 వరకు పెరిగిందన్నారు. అంతకుముందు ఆ సంఘాల సీఈఓలు సాకి వెంకటేశ్వర్లు, చిలువేరు లక్ష్మీనారాయణ సంఘంలోని లావాదేవులను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు దొడ్డ నారాయణరావు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, సంఘం డైరెక్టర్లు దేశబోయిన మట్టయ్య, కొండ సోమయ్య, గండ్ర ముత్తయ్య, బెల్లంకొండ సైదులు, దేశబోయిననాగరాజు,కోడారు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీకి విరాళంగా శవపేటిక అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీకి పన్నాల అమృతారెడ్డి జ్ఞాపకార్థం శవపేటికను ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి సమక్షంలో గ్రామపంచాయతీ సిబ్బందికి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ఉపయోగపడే వస్తువులను విరాళంగా ఇచ్చిన దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటు

నవతెలంగాణ-చివ్వెంల

ప్రశ్నించే గొంతులను తొక్కేసే ప్రయత్నమే రాహుల్‌గాంధీపై అనర్హత వేటని, ఈ దుశ్చర్య ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎంపీగా అనర్హత ప్రకటించిన నేపథ్యంలో మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, మతవిద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.దేశమంతా ఒకతాటిపైకి వచ్చి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సొమ్ము ను దోపిడీ చేసి అంబానీ, అదానిలకు దోచిపెడుతున్నారన్నారు.రాహుల్‌గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయాందోళనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని తెలిపారు.ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి దోచుకొనే వ్యక్తులను కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారనేది ప్రజలు ఆలోచించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమీర్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దొనకొండ మహేష్,హరీష్, పాండు నాయక్, మోహన్, నాగు, శ్రీను, కోటి, లోక్య నాగరాజు, శ్రీను, లింగా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ పరీక్షాకేంద్రాలను పరిశీలించిన మండల స్థాయి అధికారులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏప్రిల్ మూడో తేదీ నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షాకేంద్రాలను శనివారం తహసీల్దార్ వజ్రాల జయశ్రీ, ఎంఈఓ భూక్యా సైదానాయక్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సై కట్టా వెంకట్‌రెడ్డి కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లకు,డిపార్టుమెంటల్ ఆఫీసర్లకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ అనిల్‌కుమార్, మల్లెల ఉదయశ్రీ ,శ్రీనివాసరావు, రాములు, మర్ల జనార్ధన్‌రెడ్డి, సీఆర్పీ సైదులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు నిర్వహించాలి

ఆత్మకూరుఎస్ :పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎంఈఓ ధారాసింగ్ తెలిపారు.శనివారం మండలపరిధిలోని నెమ్మికల్ జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన పరీక్షా నిర్వహణలో పాల్గొనే అధికారులు, ఇన్విజిలేటర్ల అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మండలంలో మొత్తం నాలుగు పరీక్షాకేంద్రాలలో 460 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు.పరీక్షాకేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.మొబైల్ ఫోన్స్ పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు శివయ్య,బాసిత్, శంకర్‌నాయక్, వెంకన్న, డిపార్టుమెంట్ ఆఫీసర్లు శ్రీదేవి, శ్రీనివాస్, జాను, శ్రీనివాస్, ఇన్విజిలేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో చిన్నారులకు చక్కని ఆరోగ్యం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

చిరుధాన్యాలతోనే చిన్నారులకు చక్కని ఆరోగ్యం అందించగలుగుతామని ఐసీడీఎస్ సీడీపీఓ కిరణ్మయి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వెస్ట్ సైడ్ అంగన్వాడీసెంటర్లో ఏర్పాటు చేసిన పోషణ పక్ష వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.కాలం మారిందని మన తాత, ముత్తాతలు చిరుధాన్యాలతోనే పదికాలాల పాటు ఆరోగ్యంగా ఉన్నారని వారిలా మనం ఉండాలంటే చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.అనంతరం పరిశుభ్రతగా ఉంటూ వయస్సుకు తగిన బరువు, ఆరోగ్యంగా ఉన్న చిన్నారులను గుర్తించి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, రిటైర్డ్ టీచర్ కె వీరభద్రం, సూపర్వైజర్ ఉపేంద్ర, అంగన్వాడి టీచర్లు కుంట్ల సునీత, జీ.శారద, గనీష, సరిత, జ్యోతి, ఆయా రేష్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

తుంగతుర్తి : అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు దొంగరి మాధవి, కుంచాల మంగమ్మ అన్నారు.శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వెల్ బేబీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ మేరకు చిరుధాన్యాల మీద అవగాహన కల్పించి,మిల్లెట్స్ వంటి రాగిజావ తదితర వాటిపై అవగాహన కల్పించారు.పౌష్టికాహారం లోపం గురించి, దానివల్ల కలిగే రక్తహీనత తదితర అనర్థాల గురించి అంగన్వాడీ కేంద్రంలోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఆయాలు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు మెరుగు స్వామిని మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం ప్రతీ కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండా అబ్బయ్య, ఎడ్ల శ్రీనివాస్, కోర్ కమిటీ సభ్యులు గుగులోత్ గోవర్ధన్, ఎల్లంల జంగయ్య యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్, చిక్కుల వెంకటేష్, వళ్ళందాస్ ఆదినారాయణ,విఠల్ వెంకటేష్ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

ఆదివారం 02 ఏప్రిల్ 2023

నేడు ఆలేరులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -ఆలేరురూరల్


నేడు ఆలేరు మండల కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం కొల్లుపాకలో వారు మాట్లాడుతూ ఆలేరు క్లస్టర్ పరిధిలోని కొలనుపాక, రాఘవపురం, గుండ్ల గూడెం, కంది గడ్డ తండా గ్రామాల అన్ని విభాగాల అధ్యక్షులు సర్పంచులు, ఉపసర్పంచ్ ,ఎంపీటీసీ రైతు బంధు సమితి కన్వీనర్ మార్కెట్ కమిటీ పిఏసిఎస్ చైర్మన్ డైరెక్టర్ పాల సెంటర్ చైర్మన్ మండల నాయకులు అన్ని విభాగాల సంబంధించిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత , డీసీసీబీచైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు.

మునుగోడు.. నియోజకవర్గంలో..

కాంగ్రెస్‌లో ముదురుతున్న వర్గ పోరు!



- ఇన్‌చార్జీలను నియమించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధిష్టానం
- పదవుల కోసం పాకులాడుతున్న నాయకత్వం
- పట్టించుకునే దిక్కులేక అల్లాడుతున్న కార్యకర్తలు





సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు పదవులు,టిక్కెట్ల కోసం పాకులాడుతున్నారే తప్ప కార్యకర్తలను కనీసం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడీ బీజేపీలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీ చిన్న భిన్నమైంది. నియోజక వర్గ ఇన్‌చార్జీలను నియమించడంలో అధిష్టానం నిర్లక్ష్యం చేస్తోంది. మాజీ ఎమ్మెల్యే రాజగోపాల రెడ్డి కాంగ్రెస్ ఓట్లతో గెలుపొందినప్పటికీ కాంగ్రెస్ కాదు కోమటిరెడ్డి బ్రదర్స్ అనే బ్రాండ్ కే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన బ్రాండ్ ఇమేజ్ కోసం నిర్మించుకున్న మండల,గ్రామ కమిటీలను మూకుమ్మడిగా రాజీనామా చేయించారు. దీంతో అంతకుముందు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న పాల్వాయి స్రవంతియే కార్యకర్తలకు పెద్ద దిక్కు అయింది. ఎంపీగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నప్పటికీ కార్యకర్తలకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారనే విమర్శలు ఉన్నాయి.రాజగోపాల్ రెడ్డి ఇచ్చే తాయిలాలకు ఆకర్షితులైన నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి లు బిజెపి, బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.అయినా రాజగోపాల్ రెడ్డి ఓటమి పాలయ్యారు.ఆశించిన మేర తాయిలాలు అందకపోవడం,గెలిపించిన ప్రజలతో విమర్శలు ఎదుర్కోవడం స్థానిక ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారింది. దీనికి తోడు బిజెపి,టిఆర్ఎస్ పార్టీల్లో ఇవ్వలేక వలస వెళ్లిన ప్రజాప్రతినిదుల పరిస్థితి తిరిగి మాతృ పార్టీలోకి రాలేక ముందు నుయ్యి వెనుక గొయ్యి లా మారింది.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్న చలమల కృష్ణారెడ్డి మునుగోడు ఉప ఎన్నికకు ముందు టికెట్ ఆశించి పార్టీలోకి వచ్చారు. చివరి వరకు తీవ్ర ప్రయత్నం చేసి విఫలం చెందారు. అధిష్టానం నియమించిన అభ్యర్థి గెలుపు కోసం సొంత ఖర్చులు సైతం పెట్టుకున్నట్లు ప్రచారం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ల అభ్యర్థన మేరకు టికెట్ సాధించిన పాల్వాయి స్రవంతి బీజేపీ, బీఆర్ఎస్ ధన ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఓటమిపాలైన పాల్వయి స్రవంతి, టికెట్ ఆశించి విఫలం చెందిన చలమల కృష్ణారెడ్డి లు నియోజకవర్గంలో అడపా దడప తిరుగుతూనే ఉన్నారు.శుభ ఆశుభ కార్యక్రమాలకు తోచినంత సాయం అందిస్తున్నారు. ఇరువురు పోటా పోటీగా కార్యక్రమాలు చేపడుతుండడంతో ఉన్న కొద్దిమంది కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఇన్‌చార్జి బాధ్యతలు లేకున్నా చలమల కృష్ణారెడ్డి ఓ అడుగు ముందుకేసి గ్రామ మండల కమిటీలను జిల్లా అధ్యక్షుల సహకారంతో నియమిస్తున్నారు. దీంతో పాల్వాయి స్రవంతి ఏఐసీసీ నాయకుల వద్ద రచ్చ చేసినట్లు ప్రచారం జరుగుతుంది.జరగనున్న సాధారణ ఎన్నికల్లో తిరిగి మునుగోడు టికెట్ తనకే ఇవ్వాలని పాల్వాయి స్రవంతి, ఉప ఎన్నికలో తనకు టికెట్ ఇవ్వకున్నా స్రవంతి గెలుపు కోసం తను ఖర్చు పెట్టుకొని నష్టపోయానని ఈసారి తనకే అవకాశం ఇవ్వాలంటు చలమల కృష్ణారెడ్డి ఎవరికి వారు అధిష్టానం వద్ద తమ లాబింగ్ నడుపుతున్న ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గంలో కార్యకర్తలను మాత్రం ఇరువురు అనుకున్న మేర పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పదవుల కోసం పాకులాడుతున్నారే తప్ప పార్టీ పటిష్టత కోసం పనిచేయడం లేదనే విమర్శలు జోరు అందుకున్నాయి. అవసరాల కోసమో అభ్యర్థుల కోసమో అప్పటికప్పుడు పార్టీ మారిన ప్రజాప్రతినిధులను తిరిగి మాతృ పార్టీ అయినా కాంగ్రెస్ లోకి రావాలని ఉన్నప్పటికీ నచ్చజెప్పి తీసుకువచ్చే ప్రయత్నం చేయడంలో ఇటు పాల్వాయి స్రవంతి అటు చల్లమల్ల కృష్ణారెడ్డి పూర్తిగా విఫలం చెందారనే విమర్శలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ మారితే తమ క్యారెక్టర్ దెబ్బతింటుందని భావించిన కొంతమంది సీనియర్ కార్యకర్తలు, నాయకులు పాల్వాయి స్రవంతి,చలమల కృష్ణారెడ్డి లతో సన్నిహితంగా ఉంటూనే బీజేపీలోకి పోయిన రాజగోపాల్ రెడ్డికి కోవర్టు లుగా పనిచేస్తున్నట్లు సొంత పార్టీ కార్యకర్తల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీలో ఎంపీగా కొనసాగుతున్నప్పటికీ మునుగోడు నియోజక వర్గాన్ని ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవని సొంత పార్టీ కార్యకర్తలే విమర్శిస్తున్నారు.కాంగ్రెస్‌ను వీడి బీజేపీ నుంచి పోటీ చేసిన తన తమ్ముడు రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకునేందుకు పరోక్షంగా పాల్వాయి స్రవంతికి టికెట్ ఇవ్వాలని పట్టుబట్టి పార్టీ ఓటమికి కారకులు అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మునుగోడులో చిన్న భిన్నమైన కాంగ్రెస్‌ను కాపాడడంలో ఎంపీ వెంకట్ రెడ్డి పూర్తిగా విఫలం చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి.

తండాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



గిరిజన తండాల అభివృద్ధే సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్రతండా,గంగముల తండా, కడపగండి తండా,డాకు తండా, రాధనగర్ తండా, బోటిమిది తండా, వాచ్యతండా, పల్లగట్టు తండా,మర్రిబావి తండాల్లో రూ.4 కోట్ల నిధులతో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా తండాలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గత 4 ఏండ్లుగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. ఆగిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానన్నారు. గ్రామ పంచాయతీలకునిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగరెడ్డి,వైస్ ఎంపీపీరాజు, ఎంపీటీసీలు కరంటోతు విజయ,నరేష్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దోనూరి జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, పలువురు గిరిజనులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి



- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ,జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జెడ్పీ చైర్మెన్ శనివారం మండల పరిధిలోని జూలూరు గ్రామం ధనలక్ష్మి గార్డెన్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ చేస్తుందన్నారు కార్యకర్తలు బీఆర్ఎస్‌కు బలమన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు తెలిసే విధంగా కార్యకర్తలు సురుగ్గా పాల్గొనాలన్నారు. భువనగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తొమ్మిది ఏండ్ల కాలంలో ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు . ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి.ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు అమరేందర్, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , జెడ్పీటీసీ కోట పుష్పలత, పీఏసీఎస్ చైర్మెన్లు కందాల భూపాల్ రెడ్డి అందెల లింగం యాదవ్ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి , ఆ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ,కార్యకర్తలు, సర్పంచులు ,తదితరులు పాల్గొన్నారు .



ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీలేదు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండటి మల్లయ్య

నవతెలంగాణ -రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అభివృద్ధి ఏమీలేదని, ప్రజలు, కార్యకర్తల చేత అభివృద్ధి అని పలికించటమే అభివృద్ధిగా పెట్టుకున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండటి మల్లయ్య విమర్శించారు. మండలంలోని నిర్నేముల గ్రామంలో శనివారం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కరపత్రాలను అందించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న పార్టీలకు, పాలక ప్రభుత్వాలకు, నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సన్నద్ధమవుతున్నారని అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రామన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ హయంలో చేసిన అభివృద్ధి తప్ప, నేటి ప్రభుత్వం చేసిన అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. గ్రామ గ్రామానికి లక్షలు, కోట్లు ఖర్చు పెట్టామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు అక్కడక్కడ నాలుగు సీసీ రోడ్లు వేసి అదే అభివృద్ధిని పలికిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రామన్న పట్టణ అధ్యక్షుడు జమీరుద్దిన్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏజాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, గురుకు శివ, జానీ, ఆవుల వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల నరసింహ, తిరుమలయ్య, పెరుమండ్ల నవీన్ కుమార్, నోముల ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత...

మండలంలోని నిర్నేముల గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు నోముల లలిత భర్త పరమేష్ ఇటీవ ఆనారోగ్యంతో మృతి చెందడంతో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య వారి ఇంటికి వెళ్లి, పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేస్తారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ముత్యాల ముత్తయ్యను పరామార్శించి, ఆర్థిక సహాయం అందించారు. ముత్తయ్య కుమార్తె డిగ్రీ పూర్తిచేసుకుని ఇంట్లో ఉండటాన్ని ఆయన గమనించారు. ప్రైవేట్ సెక్టార్ లో ఆమె చదువుకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరిరూరల్ : ప్రభుత్వ ఉత్తర్వులు నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఈ నెల 1నుంచి 30వ తేదీ వరకు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను సమర్పించాలన్ని కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీ కరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17న ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధికరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

ఆలేరు: ఈ నెల 2,3 తేదీలలో కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. కార్మిక హక్కుల కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలు వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాసా నాయకులు అమితాబ్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ , ఆ సంఘం జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

యాదగిరిగుట్టరూరల్: బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న



యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన శనివారం 17వ రోజు కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంపెని భద్రతలో కార్మికుడి భాగస్వామ్యం కీలకం

- రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ కంపెనీస్, రాజగోపాల్ రావు
- దివిస్ పరిశ్రమలో జాతీయ భద్రతా దినోత్సవ సభ



చౌటుప్పల్ రూరల్: పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ఉండడంలో కార్మికుడి పాత్ర కీలకమని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ రాజగోపాల్ రావు అన్నారు.52వ జాతీయ భద్రత దినోత్సవం లో భాగంగా దివిస్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన ఎక్సిబిషియన్ ను పరిశీలించారు .అనంతరం జరిగిన భద్రత మాసోత్సవ ముగింపు సభలో పాల్గొని మాట్లాడారు. ప్రతి క్షణం కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిశ్రమ యాజమాన్యాలు భద్రత పరికరాలు నాణ్యమైన పరికరాలను కొనుగోలు చేయాలని అన్నారు. రాజీలేకుండా యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు.భద్రత స్వీయ రక్షణలో భాగమని తెలిపారు.నిరంతర ఆలోచనలో భద్రత అనేది ఉండాలని పేర్కొన్నారు.కార్మికులు యాజమాన్యం అందించే సెఫ్టి పరికరాలను వాడుకోవాలని అన్నారు.కార్మికులు యాజమాన్యం ఇచ్చే సలహాలు,సూచనలు పాటించాలని సూచించారు. దివిస్ పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించడంలో ముందంజలో ఉండడం అభినందనీయమని అన్నారు.పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు ప్రతి నెల భద్రత అవగాహన కల్పించడం పట్ల అభినందించారు.కంపనీలో సేఫ్టీ లో 100మంది కార్మికులను నియమించడం భద్రత కు ఇచ్చే ప్రాధాన్యతను సూచిస్తుందని తెలిపారు. ఆత్యాధునిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ వై.మోహన్ బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నల్లగొండ నితిన్ కుమార్,పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ప్రొడక్షన్ ఎస్.రామకృష్ణ,హేమంత్ కుమార్, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, సేఫ్టీ మేనేజర్ జి. బాలకిషోర్, దివిస్ అధికారులు సాంబశివరావు,శివ ప్రసాద్, సిహెచ్.వీరయ్య ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- జిల్లా కురుమ సంఘం

నవతెలంగాణ- భువనగిరి రూరల్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపాలని కోరుతూ శనివారం జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. రాష్ట్ర కురుమ సంఘం నాయకులు ఇటీవల రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను కలిసి ఈనెల 3 న జరిగే దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా జరపాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, యాదగిరిగుట్ట జిల్లా ప్రాదేశిక సభ్యులు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూరి అనురాధ, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డొంకెన బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా గౌరవ సలహాదారులు జూకంటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ, జిల్లా నాయకులు మోటె సత్యనారాయణ, కళ్ళేపల్లి శ్రీ శైలం, మండల అధ్యక్షులు కోడె మహేందర్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



నవతెలంగాణ -రామన్నపేట

మానసికోల్లాసాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయడం, ఆటలు ఆడుకోవాలని గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య ఎంపీటీసీ గాదె పారిజాత ముకుందం అన్నారు. శనివారం మండలంలోని మునిపంపుల గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రూమ్ టు రీడ్ పుస్తకాలు, ఆట వస్తువులను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కథల పుస్తకాలు చదవడం, ఆటలాడడం వారి సంపూర్ణ వికాసానికి తోడ్పడుతుందని వారన్నారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డోగిపర్తి భాస్కర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, వనజాత, ఉమ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఫిర్యాదు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో తమకు అన్యాయం జరిగిందని తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తుదారులు శనివారం ఎస్ఐ ఎండి ఇద్రిసు అలీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మార్వోను దృష్టికి తీసుకువెళ్లాగా తమకు ఫోన్ చేయవద్దని, అఖిలపక్ష కమిటీ సభ్యుల సమక్షంలోనే నిర్ణయం జరిగిందని, తిరిగి అఖిలపక్ష కమిటీ సమావేశమే ఏర్పాటు చేసి సమస్య ఏదైనా ఉంటే చర్చిస్తామని, ఎమ్మార్వో చెబుతున్నాడని, తమను ఫోన్ చేస్తే కేసు పెడతానని చెబుతున్నాడని పేర్కొన్నారు.

తహసీల్దార్ రామకృష్ణను వివరణ

ప్రతి పౌరునికీ ప్రభుత్వ అధికారిగా విధిగా గౌరవిస్తామని, ఒకే కుటుంబంలో ఒకరికి డబుల్ బెడ్ రూమ్ వచ్చినప్పటికీ,మరొకరు నా విధులకు ఆటంకం కలిగిస్తూ, ఒకే అంశంపై పదే పదే ఫోన్ చేస్తూ విసిగిస్తే స్పందించాల్సి వస్తుందన్నారు.అంతేకానీ ఎవరిపై కోపం, రాగద్వేషాలు ఉండవన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఆరోపణలు చేస్తున్న మహిళలు, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

కోదండ రామస్వామి ఆలయంలో బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు



బొమ్మలరామారం: మండల సోలిపేట గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య పాల్గొని పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకొని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ వారు బీర్ల అయిలయ్య కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పాటు అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా వెల్లంకి

● హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీ కేంద్ర పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 2021-22 సంవత్సరానికి సమగ్రమైన స్వయం సమృద్ధి విభాగంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడంతో శుక్రవారం రాష్ట్ర మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేం దర్ రెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అధికారులు ఉన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా వెల్లంకి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఆదివారం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ లో, ఆలేరు క్లస్టర్ పరిధిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆయిల్ పేడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ రెడ్డి,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,ఆలేరు మాజీ శాసనసభ సభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్,మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు. వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం జడ్పిటిసి తోటకూర అనురాధ సర్పంచ్ కర్ర వెంకటయ్య పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీలో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం యుకేజీ నుండి 1వ తరగతికి వచ్చే విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, గౌను, టోపీ అందించి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వి.మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు, యుకేజీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ -బీబీనగర్

మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లి, రహింఖాన్ గూడం, గ్రామాల్లో ఆరు రోజులుగా సేవా కార్యక్రమాలు విద్యార్థుల చేత కొనసాగుతున్నయి, ఆరవ రోజు శనివారం గ్రామంలో కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. గ్రామస్తుల తో కలిసి విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమానికి సర్పంచ్ మంచాల రవికుమార్, సురగంటి సత్తిరెడ్డి పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు,.గ్రామంలో ఇంటింటి సర్వే సందర్భంగా వాలంటీర్స్ గమనించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ పాండురంగ శర్మ, ప్రోగ్రాం ఆఫీసర్ విజయలక్ష్మి, ఝాన్సీ రాణి, ప్రతిభ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక ఏరియా హాస్పిటల్ వద్ద కాచం శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కాచం శివయ్య , కాచం ప్రకాష్ గుప్తా ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ పెంట నరసింహ, పులిగిల్ల సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జాంగిర్, బీస్కుంట్ల జాంగిర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

● బీఆర్‌ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు చందర్ గౌడ్

నవతెలంగాణ -ఆత్మకూర్‌ఎం

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో గ్రామానికి చెందిన ఏనుగు వీరస్వామిరెడ్డి రూ.37,500, జింకల శ్రీలత రూ.45,000 దుప్పల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని కలమ్మలకు రూ.55,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న



మండలంలోని కూరెల్ల గ్రామంలో కూరెళ్ల క్లస్టర్ పరిధిలోని గ్రామాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనస న్నాకసమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల సభ్యులు, పార్టీ కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి ,కూరెళ్ల గ్రామ సర్పంచ్, క్లస్టర్ కన్వీనర్ భాషబోయిన ఉప్పలయ్య దుప్పల్లి ,ఎంపీటీసీ నరసయ్య రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి , యువజన విభాగం అధ్యక్షులు శాంతన్ రాజు మండల ప్రధాన కార్యదర్శి కట్టెల నరసయ్య రైతు విభాగం మండల అధ్యక్షులు పుట్ట నర్సిరెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి, బొలగాని బిక్షపతి, రవి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను సన్మానించిన మంత్రులు



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామ సర్పంచులు యాదయ్యను రాష్ట్ర ఐటీ పంచాయతీరాజ్ శాఖ మంత్రులు కేటీఆర్ దయాకర్ రావు సన్మానించారు. అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆరోగ్యం సహకరించకపోవడంతో గత ఆరు నెలలుగా సెలవులపై వెళ్ళారు. దీంతో ఆ గ్రామం అవార్డుకు ఎంపిక కాలేదు. అవార్డులో ఎంపిక కాకపోవడానికి కారణాలు గత ఆరు నెలలుగా మా పంచాయతీ సెక్రెటరీ గారి ఆరోగ్యం సహకరించక సెలవులు పెట్టడం జరిగింది. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రాష్ట్ర మంత్రులు,అధికారులకు మా గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల పేపర్ క్లిప్పింగ్ లతో సహా చూపించడం,మంత్రి కేటీఆర్ దయాకర్ రావులకు వాట్సాప్ పెట్టి మెసేజ్ లు పెట్టడంతో స్పందించిన మంత్రులు అల్లం దైవ చెరువు గ్రామాన్ని అవార్డుకు ఎంపిక చేశారు.శనివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డు ఫంక్షన్లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,కల్వకుంట్ల తారక రామారావులు శ్రీ యాదయ్యను సన్మానం చేశారు.

గాడ్సే ఫొటోను ప్రదర్శించడం సిగ్గుచేటు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఎమ్మెల్యే రాజాసింగ్ నిర్వహించిన శోభాయాత్రలో గాడ్సే ఫొటోను ప్రదర్శించడం సిగ్గుచేటు అని ప్రగతిశీల యువజన సంఘం ప్రజాస్వామ్య విద్యార్థి రాష్ట్ర కోశాధికారి బేజాడి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మందనపల్లి గ్రామంలో యువకుల విద్యార్థుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. హైదరాబాదులో గురువారం ఎమ్మెల్యే రాజాసింగ్ నిర్వహించిన శోభాయాత్ర లో మహాత్మా గాంధీని చంపిన గాడ్సే ఫొటో ను ప్రదర్శించడం ఊరేగించడం సిగ్గు చేటు అన్నారు .బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి తహతలాడుతున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగాన్ని మార్చివేసి మనుస్మృతిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరేంద్రబాబు, జిల్లా నాయకులు కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి ,పూర్ణ భాస్కర్ ,కడకంచి కృష్ణ ,మధు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కోసం, కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కకుమారి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.2014 మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసేందుకు ఏదో రకంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నయా ఉదారవాద సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వ రంగం తగ్గించి ప్రైవేటు రంగాన్ని పెంచేందుకు ప్రతి బడ్జెట్లో అన్ని సంక్షేమ పథకాలకు నిధులను కోత విధిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మమ్మ , కొండ యశోద,రాంపల్లి వెంకటమ్మ , కూకుట్ల రాములమ్మ , శెట్టి లక్ష్మమ్మ , శెట్టి పోషమ్మ , కూకుట్ల బాల లక్ష్మి , మెరుగు లక్ష్మమ్మ , రాచకొండ అండమ్మ , పరుషమైన నర్సిమ్మ , కొండ స్వామి లు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్థంతి సభను విజయవంతం చేయండి

రాజాపేట:తెలంగాణలో మొగలాయిల ఆదిపత్యాన్ని అంతం చేసి భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎత్తి గోల్కొండ కోటపై బడుగుల జెండా రెపరెపలాడించుట కోసం సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నేడు మండల కేంద్రంలో ప్రభుత్వం పరంగా కుల సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధంతి సభకు పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.



కొనసాగుతున్న దీక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ అసంపూర్తి నిర్మాణ సాధన కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు శనివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, ఉపాధ్యక్షులు పగడాల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ గౌడ్,,సయ్యద్ అఫ్జల్ ,అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జట్టా సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని చందుపట్ల గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు 20మందికి కస్తూరి ఆయుర్వేదిక్ హాస్పటల్ చైర్మెన్ కస్తూరి రాజారాం, ఆయన కుమారుడు డాక్టర్ కస్తూరి వెంకన్న ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, వెంకటరమణ, వనజ , పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన చౌడబోయిన లక్ష్మి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు శనివారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో సోమయ్య ,కనకరాజు ,పరుశరాములు, సత్తయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏఐఎంఎస్ ఫలితాల్లో 'ఎండీఆర్' విద్యార్థులకు నాలుగు మొదటిర్యాంకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏఐఎంఎస్ టాలెంట్ టెస్ట్ పరీక్షకు సంబంధించిన ర్యాంకర్స్‌కు పాఠశాల చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి శనివారం బహుమతి ప్రదానం చేసి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎంఎస్ పరీక్ష ఐదు రాష్ట్రాలలో నిర్వహించారన్నారు.అటువంటి పరీక్షలు ఎండీఆర్ పాఠశాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.513 మంది విద్యార్థులు పరీక్ష రాయగా తమ పాఠశాల విద్యార్థులకు మొదటి నాలుగు ర్యాంకులు వచ్చాయన్నారు. ఒకటవ ర్యాంకు ఏ జీవన, రెండో ర్యాంకు ఎ.పూజ, మూడో ర్యాంకు నిషిత, నాల్గో ర్యాంకు బి.ఉమేష్‌చంద్ర సాధించారన్నారు అదేవిధంగా స్పోర్ట్స్‌మీట్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు తమ పాఠశాలలో ఆయా తరగతులుచదువుతున్న విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా మారుతున్న సాంకేతికపరిస్థితులకు అనుగుణంగా జీకే టాలెంట్ టెస్ట్ వంటి పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామన్నారు.వివిధ సబ్జెక్టులలో అనుభవం కలిగిన ఉపాధ్యాయ విద్యాబోధన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో పింగళినర్సిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తమిళనాడు మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తెలంగాణ మహిళా మోర్చా ఇంచార్జ్ నదియా శ్రీనివాస్ కోరారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మహిళా మోర్చా సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ రాజకీయాల్లో రాణించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలన్నిటిని మహిళలందరికీ వివరించాలన్నారు.సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను మహిళల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలపై నిర్లక్ష్య వైఖర్ని ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర శకుంతల,జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జి కరణం పరిణితి,జిల్లా కార్యదర్శులు సంతాన లక్ష్మి, శెనగాని ప్రమీల, వరలక్ష్మి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి, తుంగతుర్తి బీజేపీ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య,మాజీ ఎంపీపీ జేరిపోతుల శోభారాణి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్. పద్మా రెడ్డి, స్థానిక నాయకురాలు ఈదునూరి జ్యోతి, మంజులా రెడ్డి, గూగుల్లోతు జ్యోతి, ధనలక్ష్మి, మమత, స్రవంతి, మాధవి, లావణ్య, మమత, ప్రణవి తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేటకలెక్టరేట్: ఎనిమిదేండ్ల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై ఉందని తమిళనాడు మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నదియా శ్రీనివాసన్ అన్నారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా ఆమె శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరినగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర శకుంతలగౌడ్‌తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పథకాల గురించి ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించి చెప్పాలని అన్నారు రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధుల వినియోగం గురించిపరిసర ప్రాంత ప్రజల నుంచి తెలుసుకున్నట్లు ఆమె వెల్లడించారు పార్టీ నాయకులు కార్యకర్తలతో వివిధ సమావేశాల్లో పాల్గొన్నట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం తీ సు కు వ చ్చి న ఆయుష్మాన్ భారత్, అటల్ యోజన, సుకన్య సమృద్ధి,జన్‌ధన్ ఖాతా, గ్రామీణ సడక్ యోజన లాంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆమె గుర్తుచేశారు. ఇలాంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న తప్పుడు వాదనలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జి కరణం పరిణీత, తమిళనాడు మహిళా మోర్చా కార్యదర్శులు లక్ష్మి,వరలక్ష్మి, సూర్యాపేట మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల, తిరుమలగిరి మాజీ ఎంపీపీ శోభారాణి, మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.పద్మారెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 4,5వ తేదీల్లో చల్లో ఢిల్లీ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 4,5న జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటుపాక ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు.శనివారం మండలపరిధిలోని వెంపటి గ్రామంలో మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బీఎన్.రమేశ్‌మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇరుగు మురళిమాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా చిటపాక ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అనేక బిల్లులకు చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోవడం బాధాకరమన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారతదేశంలో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్లవుతున్నా ఇప్పటికి వర్గీకరణ ఉసేత్తకుండా మాదిగలను మోసం చేస్తుందన్నారు.మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పర్యటించి దళితులను చైతన్య పరుస్తూ ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను వివరిస్తామన్నారు. అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలేపాక వెంకన్న మాదిగ, నాయకులు చిటపాక శ్రీనివాస్ మాదిగ, జాజుగల్ల శ్రీనివాస్, పుల్లూరు వెంకన్న, కమలాకర్, రమేష్, శ్రీకాంత్, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యనికే సిగ్గు చేటు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యనికే సిగ్గు చేటు అని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి అన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎంపీగా అనర్హత ప్రకటించిన నేపథ్యంలో మాజీమంత్రి, పీసీస సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.నరేంద్ర మోడీ మీరు నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి గాంధీ కుటుంబం తన రక్తాన్ని చిందించిందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు కుంట్ల వెంకటనాగిరెడ్డి, ఓబీసీ సెల్ మండలఅధ్యక్షులు కురెల్లి శరభాచారి,కేటీఅన్నారం గ్రామఅధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, కాసరబాద గ్రామశాఖ అధ్యక్షులు పోలగాని సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు దుండిగాల రాజు, చింత భాస్కర్, కురాకుల శ్రీను, మిద్దె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: ప్రశ్నించే గొంతు రాహుల్‌గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్యనికే సిగ్గు చేటు అని మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈనెల 3న మండలంలో తలపెట్టిన హాత్‌సేహాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దెలమల్లయ్య, ముత్తయ్య,వెంకటయ్య,యాకయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో అధికఆదాయం పొందొచ్చు

నవతెలంగాణ-అర్వపల్లి

నీటి వసతి గల రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసినట్టయితే అధిక ఆదాయం పొందొచ్చని పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ తెలంగాణ డివిజనల్ మేనేజర్ బి.యాదగిరి అన్నారు.శనివారం మండలపరిధిలోని ఆడివెంల,వేల్పుచర్ల గ్రామాల్లో సాగుచేస్తున్న ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు చేస్తే మంచి ఆదాయంతో పాటు తక్కువ పెట్టుబడి ఉంటుందన్నారు.నీటివసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవచ్చన్నారు.ఆయిల్‌ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 25 నుండి 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు.నాటిన నాల్గో ఏడాది తర్వాత పంటకోత మొదలై ప్రతినెలా పంటదిగుబడి వస్తుందన్నారు.ప్రభుత్వం నుండి రాయితీ కింద మొక్కలను, బిందుసేద్య పరికరాలు అందించడం జరుగుతుందన్నారు.నాలుగేండ్లపాటు మొక్కలు పెంచుకున్నందుకుగాను యాజమాన్యానికి అంతరపంటలు సాగు చేసినందుకు గాను రూ.4200 చొప్పున నాలుగేండ్ల పాటు ఆర్థికసాయం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తారన్నారు.ఆసక్తి ఉన్న రైతులు అధికారులు గానీ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌ఫామ్ కంపెనీ వారికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫామ్ కంపెనీ మేనేజర్ జె.హరీష్ ,ప్రాంతీయ అధికారులు వి.శశికుమార్,రంగు ముత్యంరాజు రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భారతీయ రాష్ట్ర సమితి కార్మిక విభాగం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు.శనివారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు నిర్మాణరంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ,బీమాపథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా,వాటిని అర్హులైన ప్రతిఒక్కరికి అందేవిధంగా దిశా నిర్దేశం చేస్తూ ఎల్లవేళలా వారికి సహాయ సహకారాలను అందిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి కార్మిక విభాగం భవన నిర్మాణ యూనియన్ అధ్యక్షుడు బొంకూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకన్న, ఆటో యూనియన్ మండలఅధ్యక్షులు మోహన్‌లాల్, తూము వెంకట్‌యాదవ్, హన్మంతు నాయక్, పి.రాజేష్, యాదగిరి, నర్సింహ, సోమయ్య వీరన్న, రామచంద్రు పాల్గొన్నారు.

రేషన్‌షాపుల ద్వారా 12 రకాల నిత్యావసరాలు అందజేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా (రేషన్ షాపులు) పేద,మధ్యతరగతి ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా అందచేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పీవైఎల్ జిల్లా జిల్లా నాయకులు వేర్పుల పరుశరామ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కిలోల సన్నబియ్యం, అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్,పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమాలను జయప్రదం చేయాలని ముద్రించిన గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,పీవైఎల్ జిల్లా నాయకులు గోపి, హుస్సేన్, వీరబాబు,వాజిత్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

'నిదర్శనం' లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దంటూ సందేశాత్మకమైన నిదర్శనం లఘు చిత్రాన్ని నిర్మిస్తున్నామని దర్శకుడు తిరుప్ ఏర్పుల పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని బాలాజీనగర్‌లో గల అయ్యప్పస్వామి దేవాలయంలో లఘుచిత్రం యూనిట్ బృందం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయి రంగస్థల కళాకారుడు గురులింగం ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి లఘు చిత్ర షూటింగ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా దర్శకుడు తిరుప్ ఏర్పుల మాట్లాడుతూ సమాజంలో గంజాయి డ్రగ్స్ మూలాలు అందులో రాజకీయ నాయకుల ప్రమేయం, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో 45 నిమిషాల ఈ లఘు చిత్రం ద్వారా సమాజానికి తెలియజేస్తున్నట్టు తెలిపారు.యువత సన్మార్గంలో నడిచే విధంగా చేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లఘుచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మాత దేవరకొండ రమేష్, నటీనటులు పవన్, స్వాతి, గాదరి మధు,గడుపురి ఏసుపాదం,కుడుముల ప్రశాంత్,లక్ష్మి,రఫీ,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షాసామగ్రిని ఆమె పంపిణీ చేసి మాట్లాడారు.అనంతరం శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన షటిల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టిసురేష్‌నాయుడు, హెచ్‌ఎం కీతా సుధాకర్‌రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రవీందర్, ఉపేందర్, లక్ష్మా, పసుపులేటి రామాంజి, ముత్యం సతీష్, శెట్టి వెంకట్, ఆకుల శ్రీను,శ్రీకాంత్, నరేష్, సతీష్ పాల్గొన్నారు.



మహిళాసమస్యలు, సౌకర్యాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సమాజంలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి వాటి పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోవాలని విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చేకూరి లీరావతి అన్నారు.మండలపరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఈమె శుక్రవారం రాత్రి తెలంగాణ మెడికల్ అండ్ ఉమెన్స్ ఎంప్లాయిస్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో తెలంగాణ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డు జాయింట్ డైరెక్టర్ శశి శ్రీకాకుమాను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.అదేవిధంగా తమ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో పేదరికంతో మొగ్గుతున్న మహిళలకు అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో కెమికల్స్ రహిత శానిటరీ నాప్కిన్ కిట్లను ఉచితంగా అందజేయాలన్నారు.ఉద్యోగసంఘాలు, మహిళాసంఘాలు సంయుక్తంగా పోరాటం చేసినట్టయితేనే మహిళల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ జనరల్ సెక్రెటరీ విజయనిర్మల, హెల్త్‌ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎం.కల్పన, స్ఫూర్తి, సిరికొండ డాక్టర్ రాధికారాణి,అనితారెడ్డి, సీహెచ్.సుజాత, టి.నిర్మల, ఆర్.దేవిక, చెప్ప లలిత పాల్గొన్నారు.

సర్పంచ్ ధనలక్ష్మికి నారీ అవార్డు పురస్కారం

నవతెలంగాణ-దేవరకొండ



నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్‌కి నారీ అవార్డు పురస్కారం దక్కింది. తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ టూరిజం మంత్రి రోజా చేతులమీదుగా హైదరాబాదులో శుక్రవారం రాత్రి అవార్డు అందుకున్నారు. గ్రామంలో బెల్టు షాపుల నిషేధం, ఇసుక మాఫియాపై ఆలు పెరగని పోరాటం, యువతకు ప్రోత్సాహం, విద్యార్థులకు చేయూత, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థిక సహకారం, గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం తదితర అంశాలను పరిశీలనలోకి తీసుకొని అవార్డుకి ఎంపిక చేసినట్లు సర్పంచ్ ధనలక్ష్మి తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమం చేపట్టేందుకు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాలించాలన్నదే తన లక్ష్యమన్నారు. అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం అజ్జాలపురం గ్రామంలో ఇటీవల కురిసిన వడగండ్ల వాన తీవ్రతకు నష్టపోయిన పంట పొలాలను, మామిడి, బత్తాయి, నిమ్మ, తోటలను శనివారం మండల సూపర్ వైజర్, అధికారి దేవరకొండ ఏడీఏ వీరప్ప పరిశీలించి, పంట నష్టపోయిన రైతుల వివరాలని సేకరించారు. ఈ సందర్భంగా ఏడిఏ వీరప్ప, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, పంట పూర్తి నష్టపరిహాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని భరోసా కల్పించారు. వీరి వెంట మర్రిగూడ మండల వ్యవసాయధికారి స్పందన, మండల రైతుబంధు మెంబర్ రొక్కం మహిపాల్ రెడ్డి, రైతులు దండేకర్ అంజయ్య, మేఘవత్ లాలు, మేఘవత్ చందునాయక్, వింజమూరు ఏఈఓ మధు, ఎరగండ్లపల్లి ఏఈఓ పావని పాల్గొన్నారు.

పట్టణ పకృతి వనాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఉన్న పట్టణ పకృతి వనాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్టర్ చెరువు మట్టిని తీసి పకృతి వనంలోని చెట్లపై పోస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా ప్రకృతి వనానికి ఒక వైపు ఉన్న ఫెన్సింగ్ ధ్వంసమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం పచ్చదనం కోసం పకృతి వనాలను ప్రోత్సహిస్తుంటే కాంట్రాక్టర్ వనాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనుబోలు, బ్రాహ్మణవెల్లెంలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ పులి సైదులు గౌడ్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ పద్ధతులు ఏర్పాట్లను గురించి ఎగ్జామినేషన్ చీఫ్ రేగట్టి రమాదేవిని, చిక్కుల మధనయ్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గిరిదావర్ వరుణ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ-హాలియా



ఈనెల మూడవ తేదీన ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను అనుముల తహసిల్దార్ శనివారం పరిశీలించి మాట్లాడారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. మండల విద్యాధికారి బాలు నాయక్ మాట్లాడుతూ 3 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాన్నాయని, మండలంలో 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. మొత్తం 760మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతున్నారని, 38మంది ఉపాధ్యాయు లను ఇన్విజిలేటర్లు, నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, 04 డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

బలగం సినిమా జానపద కళాకారుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-దేవరకొండ



కుటుంబ విలువలను చక్కగా వివరించి, అందరి ఆదరాభిమానం చురగొన్న బలగం సినిమాలో క్లైమాక్స్‌లో తెలంగాణ జానపదాన్ని ఆలపించిన కళాకారులకు దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, జూలూరి ధనలక్ష్మి బాల నారాయణగౌడ్ హైదరాబాదులో ఆర్థిక సాయం అందించారు. బలగం సినిమాలో జానపద పాటలు పాడిన కళాకారులు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి వారికి ఆర్థిక సాయం అందించినట్లు ధనలక్ష్మి తెలిపారు. ఆర్థిక సాయం అందుకున్న కళాకారులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపినట్లు సర్పంచ్ తెలిపారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం





నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి, రాంరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్స్ పద్మ యశోద, మాట్లాడుతూ తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి సర్పంచ్ మునగాల సుధాకర్‌రావు, ఉప సర్పంచ్లు కొండ మహేందర్, నందికొండ అలివేలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్స్ అయితగోని అండాలు, చాపల పద్మ, శారద, అరుణ, ఆశ వర్కర్స్ పద్మ, సైదాబీ, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ :చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ గందం పద్మావతి అన్నారు. పోషక పక్వాడ వేడుకలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆద్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు చిరుధాన్యాలపై అవ గాహన కల్పించి, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ పవన్ ,సూపర్వైజర్ నాగమణి, వార్డు మెంబర్లు ప్రమీల, జ్యోతి. అంగన్వాడీ టీచర్లు కళావతి, రమణ, పుష్ప, సంతోషి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. పోటో వాడుకోగలరు.

పెద్దఅడిశర్లపల్లి : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని, పిల్లలు సమతుల ఆహారం తీసుకోకపోవడంతో చిన్న వయస్సులోనే అనారోగ్య బారిన పడుతున్నారని ఐసీడీఎస్ సూపర్వైజర్ జె.రజిత అన్నారు. పోషణ్ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాలలో వైద్యాధికారి యుగేంధర్తో కలిసి చిరుధాన్యాల ఆవశ్యకత, రక్తహీనతపై కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్లు టి.రాధ, తారకమ్మ, సీహెచ్ఒ.హరిలాల్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బీరువాల అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని 1, 2, 3 వ అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజ్‌గౌడ్, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి రమాదేవి నరసింహగౌడ్ శనివారం తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన బీరువాలను అంగన్వాడి టీచర్లకు అందజేశారు. ఒక్కటో వ ఎంపీటీసీ పరిధిలోని రెండవ వార్డులో వీధిలైట్ల సమస్యను పరిష్కరించేందుకు ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజ్‌గౌడ్ తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన ఎల్ఈడి వీధి దీపాలు కాలనీలోని స్థంబాలకు ఏర్పాటు చేయించారు. ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రంగమ్మ వార్డ్ సభ్యులు యాట రామస్వామి,పందుల నర్సింహ,బొడ్డు మణిదీప్,చింతపల్లి లక్ష్మీపతి,మహేశ్వరం రాములు,కురిమిళ్ల రజినీ కుమార్, అంగన్వాడి టీచర్లు గాలి దనమ్మ, పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నీటి కేటాయింపుల్లో తాత్సరం

నవతెలంగాణ-మునుగోడు



కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణకు నీటి కేటాయింపుల్లో వాటాలను తేల్చకుండా తాత్సర్యం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. శనివారం మునుగోడు మండల విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కృష్ణానది తెలంగాణలో సుదీర్ఘంగా ప్రవహిస్తున్న పక్క జిల్లాలైన మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు సాగు తాగునీరు అందక ఫ్లోరెసిస్తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీటి కేటాయింపుల పంచాయతీ తేల్చకుండా గెజిట్ పేరుతో నదులపై పెత్తనం చెలాయిస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రదర్శిస్తున్న కుట్రపూరిత వ్యవహారాలను ప్రజలకు వివరించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి ప్రచార జాతలు చేపట్టినట్టు పేర్కొన్నారు. గోస్కొండ లింగయ్య అధ్యక్ష వహించన ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజా రామచంద్రం, బొలుగురి నరసింహ, తీర్పార వెంకటేశ్వర్లు, చాపల శ్రీనివాస్, బీ. లాలు, ఈదుల కంటి కైలాస్, పాండు, బండమీది యాదయ, సత్తమ్మ, వనం వెంకన్న, బీరప్ప, లింగస్వామి, సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై చేసిన పోరాటాలు మరవలేనివి

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్ కడియం రాజు యూనివర్సిటీలో విద్యారంగ సమస్యలపై చేసిన పోరాటాలు మరువలేనిదని పంజాబ్ రాష్ట్ర బీజేపీ ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలోని ఎస్ఆర్ఆర్. ఫంక్షన్ హల్లో జరిగిన సంస్మరణ సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసి ఒకవైపు చదువు మరోవైపు పోరాటంలో అలుపెరుగని ఉధ్యమాలు చేసిన నాయకుడు అని అన్నారు. డా.కడియం రాజు చేసిన పోరాట ఫలితంగా నేడు ఉస్మానియా యూనివర్సిటీలో భూములు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోపంజాబ్ రాష్ట్ర బిజెపి ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్, ఏ.బి.ఆర్.ఎస్.ఎమ్ ఆల్ ఇండియా కార్యదర్శి. గుంత లక్ష్మణ్, ఏబీవీపీ ఆల్ ఇండియా సహాయ సంఘటన కార్యదర్శి. బాలకృష్ణ, ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు. జానారెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి. ఝాన్సీ, ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్. బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిరుమర్తి యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య 50 కేజీల బియ్యంను శనివారం వితరణ చేశారు. వాటిని వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్ రెడ్డి,వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చిరుమర్తి నరసింహ, చెరుపల్లి రఘుపతి, మేడి వెంకన్న, చిరుమర్తి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండరూరల్

నల్లగొండ మండలం అన్నారెడ్డి గూడెంకి చెందిన కత్తుల మధు అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ పూలమాల వేసి నివాళిలర్పించి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, కొత్త వెంకన్న, బత్తుల వెంకన్న, యాదయ్య, కొత్త చిన్న వెంకన్న, సంపత్, జూలూరి వెంకటేష్ గౌడ్, నలపరాజు అర్జున్, విజయ్, గురువయ్య, గుండ్ల భువనేశ్వర్‌రెడ్డి, జంపాల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సదరం షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ పొందాలనుకునే దివ్యాంగుల కోసం ఈనెల 3 వ తేదీ ఉదయం 11 గంటల నుండి క్యాంప్ షెడ్యూల్ విడుదల చేయబడుతుందని డీఆర్డీఓ పీడీ కాలిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీప మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని స్లాట్ పొందాలని, అందులో సూచించిన తేదీన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సదరం కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు. సదరం ధ్రువీకరణ సమయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, అర్హత లేని వారు ధ్రువీకరణ పొందుటకు ప్రయత్నం చేయడం, పత్రాన్ని పొందటం, ఇవ్వడం శిక్షార్హం అని తెలిపారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఐరన్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ-మాడుగులపల్లి

పోషణ పక్షంలో బాగంగా శనివారం మండలంలోని కుక్కడం గ్రామపంచాయితి పరిధిలో గల కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థినీలకు ఏ.యన్.యం ల చే రక్తపరీక్షలు నిర్వహించి బలహీనంగా ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్స్, సిరఫ్‌లు పంపిణీ చేశారు. కిషోరబాలికలు గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తుంది కావున ఎంపీడీవో, డాక్టర్,సూపర్ వైసర్స్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్, యస్. ఓ వసంత కుమారి పోషణ అభియాన్ బి.సి రమణి , పిఎన్ఎం పద్మా , ఎల్టి టి శ్రీను, ఐసిడిఎస్ సూపర్.వైజర్స్ జే.నాగమణి, పి.రజినీ మరియు ఏ.యన్.యం జ్యోతి,ఆశలు కస్తూరిబా, స్టాఫ్ అంగన్వాడి టీచర్స్ కిషోరభాలికలు పాల్గొన్నారు.

ఔషధ, టోల్ ధరల పెంపును నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నకిరేకల్
లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ,పెంచిన మందులు, టోల్ గేట్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మెయిన్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా



అధ్యక్షుడు అంబటి చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రజలపై పన్నుల భారం మోపడంతో పాటు నిత్యావసర ధరలు విపరీతంగా పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు చేరుకు సైదులు, బుడిగ శ్రీను, పసుపులేటి సోమయ్య, బొడ్డు సతీష్, చిత్రాల శేఖర్, అంబటి నవీన్, రాములు, కొప్పుల ధనుంజయ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాలలో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలి

• నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-నాంపల్లి
ఎస్ఎస్‌సీ ఫలితాలలో జిల్లాలో నాంపల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నాంపల్లి, పసునూరు, ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సోమవారం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, ఇతర సామాగ్రిని విద్యార్థులకు బహుకరించి మాట్లాడారు. అంతేకాక అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు 10 వేలు, 5 వేలు, 2,116 లు ఇవ్వనున్నట్లు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావ్, తహసీల్దార్ లాల్ బహదూర్, అంజయ్య, విష్ణు వర్ధన్, సర్దార్, జెల్లెల సైదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువు, సంస్కారం, సమాజం అనే అంశాలపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ
విద్యార్థులు తల్లిదండ్రులు, చదువు, సంస్కారం, సమాజం, పై కొత్త ఆలోచన తో చదువుకోవాలని ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత డాక్టర్ మదనాచార్యులు, దేశభక్తి ప్రచారకులు జే.పూర్ణచంద్రారావు, విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని పడమటి పల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుకున్న బడికి సేవ చేయాలనే సంకల్పంలో భాగంగా పరీక్షలు రాసేందుకు ప్యాడ్లు ,పెన్నులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి యాదయ్య, ఎస్ఎంసి చైర్మన్ పల్లె చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూబీ రాణి, ఫౌండేషన్ సభ్యులు పల్లా దేవేందర్ రెడ్డి, కాటం ఎల్లయ్య గౌడ్, వెంకట్, శివకుమార్ ,డాక్టర్ పబ్బు శ్రీను, వల్ల మల్ల ఆంజనేయులు, మణికుమార్, బొడ్డుపల్లి శ్రీను, పల్లె రమేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-మాడుగులపల్లి
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ .40వేల 500 విలువగల చెక్కును శనివారం సర్పంచ్ చేతుల మీదుగా లబ్దిదారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3 న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్
ఈనెల మూడవ తేదీన నకిరేకల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అండాలు తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

7న సీపీఐ నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్
సీపీఐ నియోజకవర్గ సమావేశం ఈనెల 7వ తేదీన నకిరేకల్‌లోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు సీపీఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండీ.అక్బర్ తెలిపారు. శనివారం చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాగునీరు, ప్రాజెక్టుల పూర్తి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, దళిత బంధు, నిత్యావసర వస్తువుల ధరలు , తదితర అంశాల గురించి జీపు యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌కే. షరీఫ్, మేకల బిక్షం, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

23వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్
నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం విద్యాసంస్థల ఆవరణలో నెలకొల్పబడిన సాయిబాబా ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంఈఓ మేకల నాగయ్య, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏవీఎమ్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కందాల స్వప్నరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్వో మిట్ట పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్
నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డు రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, నాయకులు చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, దైద సురేష్, నల్లగొండ సాయి, నల్లగొండ నహేష్, భాస్కర్, సైదులు, వెంకటేష్, నాగరాజు, సైదులు, పందిరి సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాహారం

నవతెలంగాణ-మిర్యాలగూడ
చిరుధాన్యాలలో పోషకాహారం ఎక్కువగా వాటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని వార్డు కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్ సాధికా బేగం, ఖాదర్, తిరుమలగిరి రామలక్ష్మి వజ్రం, కమిలి బీమాల నాయక్ చెప్పారు. శనివారం పట్టణంలోని బంగారుగడ్డ సీతారాంపురం ఎఫ్సిఐ కాలనీ గాంధీ నగర్ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణీలు బాలింతలకు డాక్టర్ లక్ష్మీప్రసన్న వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్. పద్మ రేవతి, లీలా కుమారి, అంగన్వాడి టీచర్లు లలిత, శారదా కలమ్మ రాధ పార్వతీ రాణి విజయ, కళమ్మ సోమేశ్వరీ, మల్లేశ్వరీ, లక్ష్మీదేవి, నరసమ్మ, శేషు మని, నాగమణి, చంద్రకళ, శారదా, కళమ్మ, రాణి, రాధ, పార్వతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

- ఆరో రోజు సాగిన హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-మిర్యాలగూడ
ఇటుక పట్టిలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. హాత్ సే హాత్ జూడో యాత్ర శనివారం ఆరో రోజుకు చేరుకుంది. మాడుగులపల్లి మండలం లోని తోపుచర్ల, ఇసుక బాయిగూడెం, గండ్రవారి



గూడెం, కుక్కడం గ్రామాలలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అందడం లేదన్నారు. పనికి తగ్గ వేతనం అందించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన పాదయాత్ర శనివారం 50 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. గ్రామాలలో పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తమ్ముడ బోయిన అర్జున్, ఎల్లారెడ్డి, కాంత రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సుంకరి బిక్షంను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య

జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కొన్నే శంకర్‌గౌడ్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్
పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడును రాష్ట్ర శాఖ సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అనిజిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కొన్నే శంకర్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ నాయకుడు ఎదుగుదలను ఓర్వలేక అగ్రవర్ణ ఆధిపత్య కులాల నాయకుల కుట్రలు ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత 14 ఏండ్ల నుండి పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడుగా, కార్యదర్శిగా పనిచేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలలో బడుగు బలహీనవర్గాలకు సేవలు అందించిన బిక్షంగౌడ్ రేపు ఉన్నత స్థాయిలో ఎదగకుండా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. బిక్షంగౌడ్‌పై సస్పెండ్ ఎత్తివేసి జిల్లా అధ్యక్షులుగా యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీసీలను అనగదొక్కలి అని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో పలు ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషణ పక్వడాలో యోగా శిక్షణ

నవతెలంగాణ-డిండి
పోషణ పక్వడాలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్, కేపీజీబీవీ గురుకుల పాఠశాల, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో, 63 అంగన్వాడి కేంద్రాలలో శనివారం పిల్లలతో, గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు, ఇతరులకు, ఆరోగ్య రీత్యా ప్రతిదినం అందరూ చేయాల్సిన యోగాను నేర్పించారు. చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు. గురుకుల పాఠశాలలోని పిల్లలందరికి హెచ్‌బీ టెస్టులు చేసి ఐరన్, క్యాల్షియం ప్రాముఖ్యత గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ ఎసీడీపీఓ టి. బాగ్యమ్మ సూపర్ వైజర్ లు కల్లు రేణుక రెడ్డి, కె. రమణ అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది వీరబాబు, ఎఎన్ఎం లు, ఆశావర్కర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్స్ పాల్లు పిల్లలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు
మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన సింగం లక్ష్మమ్మకు 19వేల చెక్కు మంజూరు కావడంతో శనివారం బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ల రాము బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.నరేష్, బీ. కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్ స్టార్ ట్రాక్టర్‌లు రైతాంగానికి అందుబాటులో రావడం అభినందనీయం

• ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్
ట్రాక్ స్టార్ ట్రాక్టర్ లు జిల్లా రైతాంగానికి అందుబాటులో తేవడం చాలా అభినందనీయమని, ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం వినియోగించుకోవచ్చని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద శ్రీ చైతన్య మోటార్స్ షోరూమ్‌ను దుప్పర్ల సత్యనారాయణ ,నిర్వాహకులు ఎం. నరసింహరెడ్డి, జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, వినియోగదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధికారిక విద్య, సాధారణ ఉపాధి లేని యువతపై సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ
మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును మండలంలోని అలగడప గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గ్రామంలో అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువతపై సర్వే నిర్వహించారు. ఉపాధి, విద్యపై ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. విద్యతో ఉపాధి లేని యువతను సర్వే చేయడం" జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య తెలిపారు. ఈ సర్వే ఆధారంగా 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల మధ్య యువతపై సర్వే చేశామని తెలిపారు. అంతకు ముందు గ్రామంలో హరితహారం, పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి జొన్నలగడ్డ నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ టీ.వెంకట రమణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రాన్సిస్, రమేష్, హైమద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉచిత బస్సు పాసుల పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి
చింతపల్లి మండలంలోని దేవ్య తండా పరిధిలోని గాసిరం తండాకు చెందిన వాంకుడోత్ అంజమ్మ, రామావత్ దస్లీ, రామావత్ చావాలిలకు, 250 మంది దివ్యాంగులకు వడ్త్య దేవేందర్ నాయక్ సహకారంతో ఉచిత బస్సు పాసులను దేవేందరన్న యువసేన ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు చింతకుంట్ల రాకేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవేందరన్న యువసేన నాయకులు చింతకుంట్ల రాకేష్, మాదగోని కృష్ణగౌడ్, కోన్ రెడ్డి సోమలింగం, రామావత్ భాస్కర్, రామావత్ ప్రతాప్, రామావత్ నరేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి
డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కిష్టరాయినపల్లి దళిత నాయకులు ఏర్పుల ఎల్లయ్య, కిష్టరాయినపల్లి గ్రామ వార్డు సభ్యులు మేతరి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం చింతపల్లి మండలం కిష్టరాయినపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని దళిత నాయకులు ఏర్పుల ఎల్లయ్య, మేతరి అరుణ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దళితులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మేతరి అరుణ్ కుమార్, గ్రామ నాయకులు కొరపాక రాంబాబు, చిత్రపు పెద్దయ్య, పోలె బాను, కొరపాక రాజు, మేతరి భాస్కర్, కొరపాక కిరణ్, కొరపాక అబ్బయ్య, కొరపాక రాములు, కొరపాక రామచంద్రం, ఎర్పుల రాములు, చిత్రపు చింటు, మేతరి లచ్చయ్య, కొరపాక శివాజీ, కొరపాక లక్ష్మయ్య, జిల్లా ముత్యాలు, కొరపాక యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

దామరచర్ల : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, గురుకుల పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏ.నాగునాయక్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.శంకర్‌నాయక్, గాజులు శ్రీనివాస్, శివకుమార్, జీడయ్య, గోపాల్, దాస్, విజయ్, సద్దాం, వసంత్ పాల్గొన్నారు.

రెండు రోజులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో మిషన్ భగీరథ పైపులు మరమ్మతులకు గురి అయినందున ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు త్రాగునీరు సరఫరాను నిలిపివేయడం జరిగిందని కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మిషన్ భగీరథ పైప్ లైను మరమ్మతు చేయడం జరుగుతుందని ఇందుకు రెండు రోజులు త్రాగునీరు సరఫరా చేసేందుకు ఇబ్బంది అవుతుందని ప్రజలు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని పేర్కొన్నారు.



పౌష్టికాహారంతో ఆరోగ్య సమస్యలు దూరం

నవతెలంగాణ-కేతపల్లి

గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని కేతపల్లి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన లు అన్నారు. అంగన్వాడీ అద్వారియంలో పోషణ పక్కవాడ కార్యక్రమాన్ని కోర్ల పహాడ్ మోడల్ స్కూల్ లో శనివారం నిర్వహించారు. పిల్లలు, గర్భిణీ, బాలింతలకు రక్త హీనత గురించి అవగాహనా కల్పించారు. మరియు కిషోర బాలికలకు ,హిమోగ్లోబిన ప రీక్షలు, నిర్వహించారు. చిరుదన్యాలు వలన కలిగే లాభాలు ప్రతి ఇంటి గృహిణి తెలుసకునప్పుడే ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుంది అని చెప్పారు. ప్రిన్సిపాల్ సభిత ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి ఎంపీటీసీ ఎ సంధ్యా హెల్త్ సూపెర్వైసోర్ కమలగారు దయమని ఏఎన్ఎంలు ఆశ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



కమ్యూనిస్టు నాయకుడు జిల్లాదాసు మృతి బాధాకరం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్

కమ్యూనిస్టు పార్టీ నాయకులు జిల్లాదాసు మృతి బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన జిల్లాదాసు మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అదేవిధంగా గుడిబండ గ్రామానికి చెందిన హనుమంతరావు తల్లి మృతి చెందగా పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గంట శ్రీనివాసరావు, గ్రామఅధ్యక్షులు పాపారావు, సలీం, మహిళా అధ్యక్షురాలు గీత, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు దాహాన్ని తీర్చుటకు ఎనిమిది చౌరస్తాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తెలిపారు.శనివారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్, కూరగాయల మార్కెట్, వాణిజ్య భవన్, పీఎస్ఆర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.పట్టణ ప్రజలు ఈ కేంద్రాలను ఉపయోగించుకొని ఎండలకు ఇబ్బంది పడకుండా తమ దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బీఆర్ఎస్ నాయకురాలు అంజమ్మ, దండు రేణుక, సల్మా,బీఆర్ఎస్ కమిటీ సభ్యులు, వార్డు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కడియం రాజు కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్

- అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన కడియం
- రాజు మరణం ఉద్యమాలకు తీరని లోటు
- కడియం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఏబీవీపీ జాతీయ మాజీ కార్యదర్శి, ఉస్మానియా ముద్దు బిడ్డ కడియం రాజు అకాల మరణం తీరని లోటు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం గ్రామానికి శనివారం రాత్రి వచ్చి కడియం రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కడియం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కడియం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. "కడియం రాజు విద్యార్థి దశ నుండి జాతీయ భావాలు కలిగిన వ్యక్తి. సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన కడియం రాజుకు చిన్నప్పటి నుండే జాతీయ విద్యా విధానం, జాతీయ భావాలపట్ల ఆకర్షితుడయ్యారు. చిన్నతనం నుండి ఏబీవీపీ కార్యకర్తగా ప్రస్తానం మొదలు పెట్టి విద్యార్థి జాతీయ కార్యదర్శి స్థాయి వరకు ఎదిగారు. విద్యార్థి ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కడియం రాజుకు ఉస్మానియా వర్సిటీలో ప్రత్యేక స్థానం ఉంది. విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు చేశారు. అనేకసార్లు అరెస్టై, జైలుకు వెళ్లిన వ్యక్తి. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. కడియం రాజుకు విద్యా విధానంపట్ల ఉన్న ఆసక్తిని గమనించి కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానంపై ఏర్పాటు చేసిన బోర్డులో సభ్యుడిగా నియమించింది" అని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాలకే కాదు... హైదరాబాద్ లో బీజేపీ బలోపేతం క్రియాశీల పాత్ర పోషించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కడియం రాజు ఎంతగానో క్రుషి చేశారు. కడియం రాజు మరణం విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఇంకా రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి మనోహర్ రెడ్డి కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, నియోజవర్గ ఇన్చార్జి సినీ నటి కవిత, నాయకులు సాదినేని శ్రీనివాసరావు రతన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో ఏప్రిల్ 3 నుండి జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చిట్యాల ఎస్ఐ ఎన్. ధర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు, 100 కు డయల్ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పోలీసు వారితో సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కెట్ పల్లి మండలం ఏనుగులదోరి గ్రామానికి చెందిన సముద్రల లింగయ్య అనారోగ్యంతో మరణించాడు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్య సంవత్సరం పదోవ తరగతి చదివిన మిత్రులు అంత కలసి సముద్రల లింగయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు పుల్లెంల శ్రీను,గడ్డం శివరాం, ప్రజ్ఞపురం సైదులు, రంగయ్య,సామ మధుసూదన్ రెడ్డి,కొమ్ము గిరి,జ్యోతి ,ఉమ,శివారెడ్డి, ,యాదగిరి,రవి,రమేష్,నర్శింగ్ బాబు,నర్సింహ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు శివనేని గూడెంలో పుడమి వెంచర్ 328 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 360లో ఉన్నట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ సదరు పుడమి వెంచర్ వారికి నోటీసులు జారీ చేసి, భూమిని సర్వే చేసి 1.04 గుంటల ప్రభుత్వ భూమిని శనివారం స్వాధీనం చేసుకున్నారు. సదరు భూమిని పట్టణ ప్రకృతి వనానికి కేటాయించి సంబంధిత పత్రాలను మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డికి అందజేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రావు, నాయకులు, పుడమి వెంచర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో మూడు పరీక్ష కేంద్రాలు

హాజరుకానున్న 540 మంది విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు సుజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిట్యాల ఎంఈఓ కుకుట్ల నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మూడు సెంటర్లలో 540 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 200 మంది, న్యూ లిటిల్ ఫ్లవర్ పరీక్ష కేంద్రంలో 180 మంది, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 160 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు నిర్ణిత సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

పాకాల రవి చిత్రపటానికి నివాళ్లు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం కుమ్మరి సంఘం మాజీ మండల అధ్యక్షులు ఊరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల రవి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. శనివారం పాకాల రవి చిత్రపటానికి కుమ్మర సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అంతరం రవి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, చిట్యాల భవాని కుమ్మరి సంఘం అధ్యక్షులు కంభంపాటి నరసింహ, రాష్ట్ర నాయకులు మాసంపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు తాడూరి చంద్రం, ఆరూరి సత్తయ్య, పాకాల నరసింహ, పాకాల లింగస్వామి, ఏరుకొండ నరసింహ, మరియు కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సంపూర్ణ పోషకాహారం

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్‌వాడీ కేంద్రాలలోనే లబ్ధిదారులకు సంపూర్ణ పోశకాహారం లభ్యమవుతుందని సూపర్ వైజర్ గౌసియాబేగం అన్నారు. శనివారం మండలంలోని చలకుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశంలో పాల్గొని పోషణ అభియాన్‌పై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. అనంతరం పోషణ అభియాన్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహదేవి, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, అంజమ్మ, రమణ, పద్మ, శారదయాదమ్మ, శాంత, బుచ్చమ్మ, నీలా, ఉమ, వరమ్మ, మంగమ్మ, వాణి, సుధరాజేశ్వరి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- చండూర్

గట్టుప్పల్‌లో మండలంలో ఈనెల 3 ,4 తేదీన బీసీ డిమాండ్ల సాధనకై చేపట్టిన హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్ తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్ శనివారం ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం బీసీ యువజన సంఘం అధ్యక్షులు దోటి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నీలా వెంకటేష్ మాట్లాడుతూ జన గణ లో కులగనన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ పత్రిక ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒకటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగనబోయిన రాంబాబు మాట్లాడుతూ కేంద్రానికి బిసిలా ఓట్లు కావాలి కానీ, బిసిలా డిమాండ్లు పట్టవా అని ప్రశ్నించారు. జన గణనలో బిసిలా కులగనన చేపట్టకపోతే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతామనీ హెచ్చరించారు. బిసి నియోజకవర్గం అధ్యక్షులు దోటి సైదులు మాట్లాడుతూ బిసిలా ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ గంగనబోయిన రాంబాబు ,గట్టుప్పల్ సర్పంచ్ ఇడం రోజా పూర్ణ చారి,భవన్లో శ్రీను చెరుకూరి అంజనేయులు నరసింహ, అంజనేయులు, కర్నాటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.